18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
మంగళవారం | 05 నవంబర్ 2024 | పేజీలు 14







On the occasion of the passing out parade, I would like to highlight an important concern. Over the past five years, there has been a noticeable lapse in law and order, leaving the public without sufficient protection or assurance of their interests. It is difficult to say what went wrong or whether external influences suchas politics or financial incentives played a role. Even prominent figures like Ratan Tata, who amassed significant wealth, ultimately left it behind, illustrating that legacy is more than material wealth.

It is crucial that respected professionals, including IAS officers, IPS officers, lawyers, and judges, honor the law and prioritize the public good without being swayed by external influences.While challenges may arise, we must strive to reinforce and uphold the core values of our country and commit to ensuring justice and integrity moving forward.

One small request to the Home Minister, Transport Minister, and all concerned authorities: there is currently a life tax for motor vehicles like 2-wheelers. I request that for at least 5-6 years,vehicle insurance should be mandated at the time of sale to ensure that coverage is in place, as the lack of insurance has left many families struggling financially after accidents.While the age limit for obtaining a driver's licenseis appropriately set at 18, the current educational requirement of passing the 10th grade poses challenges for many. I suggest reducing this requirement to a 6th grade certificate to better accommodate those from under privileged backgrounds who face significant hardships. Addressing these issues can improve safety, ensure more comprehensive coverage,and provide support for those in need.

Your's

J.C.PRABHAKAR REDDY



## నేడు మండల సర్వసభ్య సమావేశం




**ఉరవకొండ, మేజర్ న్యూస్** : మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నేడు ( మంగళవారం ) 10.30 గంటలకు జరగనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవి ప్రసాద్ తెలిపారు. సోమవారం ఎంపీడీవో రవి ప్రసాద్ సర్వసభ్య సమావేశం వివరాలను విలేకరులకు వెల్లడించారు. నేడు నిర్వహించనున్న సర్వసభ్య సమావేశానికి మండల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, జిల్లా ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, గ్రామ సర్పంచులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. అదేవిధంగా అన్ని శాఖల మండల స్థాయి అధికారులు సమావేశానికి రావాలన్నారు. మండల స్థాయి అధికారులు తమ ప్రగతి నివేదికను సమావేశంలో చదివి వినిపించాలని సూచించారు. నిర్దేశిత సమయానికి గౌరవ సభ్యులు, సర్పంచులు హాజరుకావాలని, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు సర్వసభ్య సమావేశానికి హాజరు కావడం తమ వంతు బాధ్యతగా భావించాలని ఎంపీడీవో రవి ప్రసాద్ తెలిపారు.

## పొట్టేళ్ల పెంపకంలో వ్యాధుల నివారణ

**- పశు సంవర్ధక శాస్త్రవేత్త శిరీష**



**శెట్టూరు, మేజర్ న్యూస్** : ప్రస్తుత వాతావరణ పరిస్థితులను అనుసరించి, అనారోగ్యంగా ఉన్న గొర్రెలను గుర్తించడం వల్ల మరణాల శాతం తగ్గించవచ్చును. జబ్బు పడ్డ గొర్రెల మంద నుంచి ఆరోగ్య కరమైన గొర్రెలను వేరు చేయడం వల్ల వ్యాధులను కలిగించే ప్రమాదాన్ని తగ్గిస్తాయి. సెప్పంబరు నుంచి డిసెంబరు మాసం వరకు వచ్చే వ్యాధులలో జీనాలలో వచ్చే ముఖ్యమైనది నీలి నాలుక వ్యాధి. ఈ వ్యాధి సూక్ష్మతి సూక్ష్మ జీవుల వల్ల (వైరస్) వస్తుంది. టీకా మందు వేయించకపోతే ముందు జాగ్రత చర్యలు చేపట్టి వ్యాధి వ్యాప్తి మరియు ఉధృతిని నివారించవచ్చునని కృషి ఫ్లిన కేంద్రం పశు సంవకంధక శాస్త్రవేత్త డా ఎం హరణి తెలిపారు. అలాగే ఈ వ్యాధి లక్షణాలు ప్రదమంగా తీవ్రమైన జ్వరం, చిగుళ్ళ వాపు, నోటి లోపల నాలుక మీద కురుపులు, నాలుక చీలి నీలి రంగు లోనికి మారడం మరియు నోటి దుర్వాసన రావటం గమనించవచ్చు. ఈ వ్యాధిలో భరిన పడ్డ జీవాలను వేరు చేయలని, అలానే ఇతర జీవాలకు సోకకుండా ఉండేందుకు ముందు జాగ్రతగా ఓఎక్స్‌వైటిఇటిఆర్ఎసివైఎల్ఐఎన్ఇ 5-10ఎంజి/ కిలో బరువుకు ఇవ్వాలని కే.వికే. శాస్త్రవేత్త సూచించారు. అలాగే కృషి ఫ్లిన కేంద్రం, కళ్యాణదుర్గం నందు రైతులకు అందుబాటులో అమ్మకానికి ట్రైకోడర్మా, సూడొమోనస్ పాడి మరియు ద్రవ రూపాలలోను అందుబాటులో కలవు. అలగే 20 పోట్టేళ్ళు ఉన్నాయని, కావల్సిన వారు కేవికే ను సంప్రదించవచ్చునని కేవికే అధినేత డా ఇ చంద్రాయుడు తెలిపారు.

## వాలీబాల్ క్రీడలో సత్తా చాటిన యాటకల్లు విద్యార్థులు

**రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక**



**శెట్టూరు, మేజర్ న్యూస్** : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో శనివారం అనంతపురంలో న్యూ టౌన్ బాయ్స్ కళాశాల ప్రాంగణంలో అనంతపురం సత్యసాయి ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన నిర్వహించిన అండర్ 14 వాలీబాల్ క్రీడ నందు శెట్టూరు మండలం యాటకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి తెలిపారు ఈ సందర్భంగా సోమవారం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు ఉపాధ్యాయ బృందంతో కలిపి క్రీడాకారులకు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా అండర్ 14 బాలుర విభాగంలో బోయ ఈశ్వర్ అండర్ 14 బాలికల విభాగంలో గొల్ల ఇందు రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యారని తెలిపారు. వీరు ఈ నెల 9, 10, 11వ తేదీలలో విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలు అందు పాల్గొంటారని తెలిపారు. అలాగే రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా ప్రతిభ కనబరిచి మన యాటకల్లు గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఉపాధ్యాయ బృందం స్కూల్ కమిటీ చైర్మన్ సభ్యులు గ్రామ పెద్దలు క్రీడాకారులను ఆశీర్వదించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు ఫణి రాజును అభినందించారు.

# సనాతన ధర్మాన్ని ప్రతి ఒక్కరు ఆచరించాలి

**కార్తీక దీపోత్సవాన్ని ప్రారంభించిన చెన్న శివచార్య స్వామి**



**కనేకల్లు, మేజర్ న్యూస్** : మానవతా విలువలు సక్రమంగా నడవాలంటే ప్రతి ఒక్కరూ సనాతన ధర్మాన్ని పాటించాలని చెన్న శివ చార్య స్వాములు భక్తులకు సూచించారు. కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా కనేకల్ మండల కేంద్రం నందు గల శ్రీ చిక్కనేశ్వర దేవాలయం నందు కార్తీక దీపోత్సవం కార్యక్రమానికి స్వాములు వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా స్వామివారికి దీపోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తాదులు పాల్గొన్నారు. కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా శ్రీ చిక్కనేశ్వర స్వామికి ఉదయమే గంగపూజ బస్మాభిషేకం రుద్రాభిషేకం మంత్రపుష్పం ఆకు పూజలు నిర్వహించినట్లు అర్చకులు విరేశ్ స్వామి తెలిపారు. ఈ కార్యక్రమానికి పాల్తూరు మఠం శ్రీ 108 ష..బ్ర..శ్రీ చెన్నవీర శివాచార్య స్వామి వారిచే సాయంత్రం దీపారాధన ప్రారంభోత్సవం చేశారు. కార్తీక మాసం నందు దీపారాధన చేయడం వలన సర్వ దుఃఖ దోష పీడలు తొలగిపోతాయని శివ పురాణంలో ఉన్నట్లు ఆయన తెలిపారు. శివునకు అతిప్రీతమైన కార్తీక మాసం నందు ఎవరైతే ఉదయం సాయంకాలం దీపారాధన చేసి ఆ దేవుని ఆరాధిస్తారో వారింట సకల సంపదలు చేకూరుతాయన్నారు. ప్రతి ఒక్కరూ కర్మఫలాన్ని గుర్తుంచుకొని సమాజంలో మెలగాలన్నారు. మానవ నిగా పుట్టడం ఎన్నో జన్మల పుణ్యఫలం అన్నారు ఈ మానవ జన్మని ఈర్ష దేశము దురాశతో కాకుండా మంచి సంకల్పంతో రాబోయే జన్మలకు పుణ్య ఫలముగా వచ్చే విధంగా మంచి శుభప్రదమైన కార్యాలు చేయాలన్నారు. ప్రవచనము (ఉపన్యాసము) నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదం వినియోగించారు.

## అందరి సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తాం...

**జిల్లా ఇన్చార్జి మంత్రి సత్యప్రసాద్**



**పుట్టపర్తి. మేజర్ న్యూస్**: రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా జిల్లాలోని ప్రజాప్రతినిధులు,అధికారుల సహకారాలతో శ్రీ సత్యసాయి జిల్లాను అన్ని రంగాలలో ముందుకు నడిపించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్ శాఖ,జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఇన్చార్జ్ మంత్రిగా తొలిసారి హాజరై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ టీఎస్. చేతన్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, హిందూపురం పార్లమెంట్ సభ్యులు పార్థసారథి, ఎమ్మెల్యేలు పల్లె సింధూర, పరిటాల సునీత, కందికుంట వెంకటప్రసాద్, ఎమ్ఎస్ రాజు, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయ సారథి జిల్లా అధికారులు పాల్గొన్నారు. మంత్రి అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఆయా శాఖల అధికారులు నిబద్ధతతో పనిచేసి జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దే విధంగా కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు సంతృప్తి స్థాయిలో అందేలా ఆయా శాఖలు పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ నిర్ణయాల మేరకు ప్రజలకు సుపరిపాలన అందించాలని మంత్రి సూచించారు. క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేసి ఆయా శాఖల లక్ష్యాలను పూర్తి చేయాలని మంత్రి సూచించారు. అంతకు ముందు మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సత్యసాయి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేయాలన్నారు. సమీక్ష సమావేశాలకు హాజరయ్యే ఆయా శాఖాధికారులు సమగ్ర సమాచార నివేదికలతో హాజరు కావాల్సి ఉంటుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు సమాంతరంగా వృద్ధి చెందాలన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉద్యోగాలు కల్పిస్తూ సీఎం చంద్రబాబు సంతకం చేశారన్నారు. రూ.50 పట్టణ ప్రాంతాల్లో అన్నాక్యాంటీన్లలో భోజనం పెడుతున్నామని,150 రోజుల్లో రోజుకు ఒక మంచిపని చేసేలా మంచి పథకాలు అందించారన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రం 15 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిందన్నారు. దేశం మొత్తం ఇప్పుడు ఏపీ వైపు చూస్తున్నాయన్నారు. ప్రజలకు ఇసుక భారం కాకూడదని ఉచిత ఇసుక పాలసీ తీసుకొచ్చినట్లు తెలిపారు. సీనేరేజి కూడా తీసేశారని, ఇసుక అక్రమ రవాణా ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదన్నారు. పక్కాగా సీసీ కెమెరాల ద్వారా నిఘా ఉండాలని సూచించారు. పేదలు ఇసుకను ఎడ్ల బండి, ట్రాక్టర్లతో వారి స్వంత అవసరాలకు తీసుకెళ్లడానికి ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు. శ్రీ సత్య సాయి జిల్లాలో అపారమైన ఖనిజ సంపద నిల్వ ఉన్నదని, నా నియోజకవర్గాన్ని ఎలా అభివృద్ధి చేస్తానో అదేవిధంగా శ్రీ సత్య సాయి జిల్లాను అభివృద్ధి చేస్తానని ఇన్చార్జి మంత్రి పేర్కొన్నారు. జిల్లాలో పెండింగ్ ఉన్న 97 కోట్ల బిల్లులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వాటిని చెల్లించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి మన అందరం కలిసికట్టుగా పని చేయాలన్నారు. వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ అధికారులు మీ శాఖలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, త్వరలో జరిగే సమావేశాలలో మీ శాఖలలో మంచి పట్టు సాధించాలని పేర్కొన్నారు. అజెండలో ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన అంశాలను సమగ్రంగా పరిశీలించి వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగి సంబంధించిన అంశాలపై ప్రగతిని సాధించాలని పేర్కొన్నారు. జిల్లాలో వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి త్వరితగతిన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నార. హిందూపురం పార్లమెంట్ సభ్యులు పార్థసారథి మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు అన్ని శాఖలలో పెండింగ్ లో ఉన్న వివరాలు తెలపాలని పలు శాఖల అధికారులను కోరారు.జిల్లాలో గత ఐదు సంవత్సరాల కాలంలో జరిగిన పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులు ఉన్నందున వాటిని చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ మంత్రిని కోరారు. జిల్లాలో బిందు సేద్యం ద్వారా రైతులకు నాణ్యమైన వస్తువులను అందజేయాలని తెలిపారు. మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గం జిల్లాలో చాలా వెనుకబడిన ప్రాంతమని ప్రస్తుతం వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీలు ఉన్నందున వాటిని సత్వరమే భర్తీ చేయుటకు చర్యలు తీసుకోవాలని ఇన్చార్జి మంత్రిని కోరారు. విద్యుత్ శాఖకు సంబంధించి తన నియోజకవర్గంలో లో వోల్టేజి సమస్య ఉందని గత నాలుగు సంవత్సర కాలంగా రైతులు ట్రాన్స్ఫార్మర్ల కొరకు డబ్బులు చెల్లించిన ప్పటికీ ఇప్పటికీ సరఫరా కాలేదని ఈ అంశంలో అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కరించాలని తెలిపారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ నియోజకవర్గంలో టిడ్కో కు సంబంధించిన సమస్యలున్న కారణ ంగా వాటి పరిష్కారానికి సంబంధిత శాఖ అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఆర్డీవోలు సువర్ణ, మహేష్, రమేష్, ఆనందబాబు లు పాల్గొన్నారు.

## దుర్గాదేవి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి విరాళాలు



**లేపాక్షి, మేజర్ న్యూస్** : మండల పరిధిలోని పంచాయితీ కార్యాలయం సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గాదేవి ప్రెస్ క్లబ్ నిర్మాణంకు దాతలు విరాళాలు అందజేశారు. కోడిపల్లి సర్పంచ్ రూ.20వేలు, మాజీ సర్పంచ్ జయక్రిష్ణారెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రమేష్రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి, శంకర్రెడ్డి ఒక్కొక్కరు రూ.10 వేలు చొప్పున రూ.40 వేలు, మాజీ సర్పంచ్ నాగరాజు, ఎంపిటిసి సభ్యులు గంగాధర్, లక్ష్మినారాయణరెడ్డి ఒక్కొక్కరు రూ. 5 వేలు చొప్పున మొత్తం రూ.15వేలు. విబుతిపల్లికి చెందిన మురళిశంకర రూ.2వేలు, హరి వెయ్యి రూపాయలు చొప్పున విరాళాలను కమిటి సభ్యులకు అందజేశారు.

## కబ్జా కాకుండా ఆట స్థలాన్ని సంరక్షించండి

**- జనసేన నాయకులు**

**యాడికి, మేజర్ న్యూస్** : మండల కేంద్రం తహశీల్దార్ కార్యాలయ ఆవరణ సమీపంలో ఎన్జీవోస్ నకు సంబంధించిన ఆట స్థలమును కొందరు కబ్జా చేయాలని చూస్తున్నట్లు, కబ్జా కోరల నుండి ఆట స్థలాన్ని సంరక్షించాలని కోరుతూ సోమవారం యాడికి పంచాయతీ కార్యదర్శి లక్ష్మేంద్రనకు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు వినతిపత్రం అందజేశారు. యాడికి సర్వేనెంబర్ 513నందు గత 30 సంవత్సరాల క్రితం 10సెంట్ల స్థలాన్ని ఎన్జీవోస్ నకు రెవిన్యూ అధికారులు కేటాయించారని, ఆ స్థలాన్ని ఆట స్థలంగా మలుచుకొని స్థానిక యువకులు బ్యాడ్మింటన్ ఆడుతూ ఉన్నారని, క్రీడాకారులు జాతీయ స్థాయిలో మెరిసి, వివిధ ప్రభుత్వ ఉద్యోగాలలో స్థిరపడ్డారని వారన్నారు. ఇలాంటి అమూల్యమైన స్థలాన్ని కొందరు కబ్జాదారులు కబ్జా చేయాలని చూస్తున్నట్లు, వారిని వెంటనే నిలువరించి, ఆట స్థలాన్ని యధాప్రకారం ఉండేలా ఆదేశాలు జారీ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల కన్వీనర్ సునీల్ కుమార్, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# పుట్టపర్తిలో ఎన్డీఏ కూటమి సమన్వయ కమిటీ సమావేశం..

ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్...

**హాజరైన మంత్రులు సత్యకుమార్, సవిత, ఎమ్మెల్యేలు ఎంపీలు, జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు టి సి వరుణ్**

**వరుణ్ ఆధ్వర్యంలో ఇన్చార్జి మంత్రి సత్య ప్రసాద్ కు ఘనసత్కారం**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** సత్య సాయి జిల్లా ఇన్చార్జి మంత్రిగా నియమితులైన రెవెన్యూ శాఖ మంత్రి అనగానే సత్య ప్రసాద్ సోమవారం పుట్టపర్తి లోని సాయి ఆరాంలో నిర్వహించిన ఎన్డీఏ కూటమి సమన్వయ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో మంత్రులు సత్యకుమార్ యాదవ్, సవిత, ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, సింధూర రెడ్డి, ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టి.సి.వరుణ్ మాట్లాడుతూ.. ఎన్ డి ఏ ప్రభుత్వంలో కూటమి పార్టీలు సమన్వయంతో పని చేయడానికి ఇలాంటి సమావేశాలు ఎంతో దోహదపడతాయన్నారు. మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలను సమన్వయం చేసుకొని ఉమ్మడి అనంత జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసుకొని టిడిపి జనసేన బిజెపి సమతుల్యంతో ప్రాధాన్యత అంశాల ప్రకారం అభివృద్ధి పథంలో భాగస్వాములు అవుతామని వరుణ్ అన్నారు. ఈ సందర్భంగా పలు రాజకీయ అంశాల గురించి వరుణ్ ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ తో చర్చించారు. అనంతరం ఇన్చార్జి మంత్రినిదుశ్శాలువతో జనసేన తరఫున ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్, జిల్లా కార్యదర్శి ఇండ్ల కిరణ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శులు అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ మరియు మండల అధ్యక్షులు మేకల ఈశ్వర్, అల్లాడి జయరాం, పూల శివ, పెద్దన్న, ఆంజనేయులు, మహేష్, జనసేన, తెలుగుదేశం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు నూతన కళ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటైన ప్రజా సమస్యల పరిష్కార వేదిక సోమవారం నూతన కలను సంతరించుకుంది. ఇంతకమునుపు ముగ్గురు, నలుగురు ఉద్యోగులు మాత్రమే హాజరు కావడంతో గతంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక బోసిపోయి కనిపించేది. గ్రామాల నుంచి పలు రకాల సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజలు సైతం వేదికలో ఉద్యోగులు లేకపోవడంతో అసహనం వ్యక్తం అయ్యేది. వామపక్షాలు, విద్యార్థి సంఘాలు, ప్రతిపక్షాలు అధికారుల గైర్హాజరు పట్ల అధికారులను నిలదీసిన సందర్భాలు లేకపోలేదు. ప్రస్తుత తాసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అన్ని శాఖల అధికారులు హాజరు అయ్యేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. మండల వ్యాప్తంగా ప్రజలు ఎన్నో సమస్యలతో పరిష్కార వేదిక వద్దకు వస్తారని, వాటిని పరిశీలించి పరిష్కరించడం మన వంతు బాధ్యతగా గుర్తించి అన్ని శాఖలకు సంబంధించి అధికారులు హాజరు అయ్యేందుకు తాసిల్దార్ ఎస్. మహబూబ్ బాషా తన వంతు కృషి చేయడంతో ఆయన ప్రయత్నం ఫలించింది. నిన్నటి రోజు ( సోమవారం ) నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఎంపీడీవో రవి ప్రసాద్, మండల ఇంజనీరు, మండల విస్తరణ అధికారి గౌస్ సాహెబ్, వెటర్నరీ డాక్టర్ శ్రీవిద్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజమ్మ, హౌసింగ్ ఏఈ అశ్వర్థ, వెలుగు ఏపీఎం శివయ్య, ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది కుళ్లాయప్ప, పశుసంవర్ధక శాఖ అధికారి నెట్టికంటయ్య, ఉపాధి ఏపీవో విమల, హాస్టల్ వార్డెన్ జగన్నాథ్, రోడ్లు భవనాల శాఖ సిబ్బంది సుంకన్న, మండల ఇంజనీరు రవిచంద్ర తదితరులు హాజరయ్యారు.

## గృహాలపై ఉన్న విద్యుత్ వైర్లను మార్చాలి

- ఎపి రైతు, ఎపి కౌలు రైతు సంఘం నాయకులు



**తాడిపత్రి, మేజర్ న్యూస్ :** పుట్లూరు మండలంలోని అనేక గ్రామాల్లో ప్రమాదకరమైన స్థాయిలో ఇళ్ల పైన ఉన్న విద్యుత్ వైర్లను మార్పులు చేర్పులు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో పుట్లూరు మండల తహశీల్దార్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. మండలంలోని ఎల్లుట్ల, నారాయణరెడ్డి పల్లి, సురేపల్లి, ఇలా అనేక గ్రామాల్లో ఇండ్ల పైన ఉన్నటువంటి విద్యుత్ వైర్ల వలన గతంలో చాలా ప్రమాదాలు జరిగాయని, జరుగుతున్నాయని ఇలాంటి సమస్యలను పరిష్కరించాలని, భాదితులు విద్యుత్ అదికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా తక్షణమే సమస్యను పరిష్కరించాలని తహసిల్దార్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. విద్యుత్ లైన్ల సమస్య పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో బాధితులతో కలిసి సిపిఐ అనుబంధ సంఘమైన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు కౌలు రైతు సంఘం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటి రామాంజనేయులు, రైతు సంఘం మండల అధ్యక్షుడు టి బాల గురవయ్య, రైతు సంఘం మండల ఉపాధ్యక్షుడు చిన్న కృష్ణుడు, రైతు సంఘం జిల్లా కమిటీ నాయకులు ఎన్ గోపాలకృష్ణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చిన్న కుల్లాయప్ప, రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి టి ఓబులయ్య, రైతు సంఘం నాయకులు అంకిరెడ్డి, విద్యుత్ లయన్ల బాధితులు టి ఓబులయ్య, రాజుకుల్లాయప్ప, గోపాల్, నాగ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి సంఘాల ఎన్నికలకు శ్రీకారం...

మొదలైన ఎన్నికల ప్రక్రియ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శిర్పి శ్రీరంగాపురం గంగవరం మూడుచెరువుల సాగునీటి సంఘాల ఎన్నికలకు శ్రీకారం మొదలైన ఎన్నికల ప్రక్రియ, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ షర్మిల సాగునీటి ఎన్నికల అధికార సుధాకర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం సమావేశంలో మాట్లడుతూ మండలంలో శ్రీరంగపురం గంగవరం శిర్పి చెరువుల ఆయకట్టుదారుల సంఘాల ఎన్నికలు ప్రక్రియ మొదలైందని, ఈ నెల 10వ తేది అయకట్టుదారుల రైతుల ఓటర్ల జాబితను వారి ఊరిలోనే గ్రామ సచివాలయల్లో నోటీసు బోర్డులో ఉంచుతామని, ఆయకట్టు రైతులు 12 వతేది లోపు ఓటర్ జాబితాలో ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే తెలుపవచ్చుని, ఈ నెల 13వ తేది తుది జాబితా ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ నెల 21వ తేదీ నుంచి 23వ తేది వరుకు ఎన్నికల ప్రక్రియ జరుగుతుందని అధికారులు తెలిపారు.

## శ్రీ రామేశ్వరుని ఆలయంలో
## కార్తీక సోమవారం పూజలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక శ్రీ రామేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం మొదటి సోమవారం స్వామివారికి ఘనంగా పూజలు నిర్వహించారు హిందూమతంలో కార్తీక మాసం ప్రత్యేకమైనది సాక్షాత్తు భగవంతుడు శివునికి పరమ పవిత్రమైన మాసం ఇది. ఈ నెలలో సోమవారం నాడు ఉపవాసం ఉండి భగవంతుని పూజించి దానధర్మలు చేసిన వారికి పాపాల నుంచి విముక్తి లభించడమే కాకుండా మోక్షం లభిస్తుందని అంటారు. కార్తీక మాసం సోమవారం నాడు ప్రారంభమైతే ఆది ఒక విశేషం. సోమవారం పూట కార్తిక మాసం ప్రారంభం శుభ ఫలితాలకు సంకేతమని పురోహితులు చెబుతున్నారు. అందుచేత కార్తీక సోమవారం శివాలయలను దర్శించడం చాలా మంచిది. శ్రీ రామేశ్వర ఆలయంలో సోమవారం ఉదయం నుంచి పురోహితులు స్వామివారి మూల విరాట్ కు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వామి వారికి పూలతో ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. కార్తీక మాస మొదటి సోమవారం కావడంతో దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. వచ్చిన భక్తులకు తీర్థప్రసాద అందించడం జరిగింది.

## రెగ్యులర్ వీఆర్వోను నియమించాలి



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండల పరిధిలోని శ్రీ నెట్టి కంటి ఆంజనేయస్వామి వెలసిన కసాపురం గ్రామానికి రెగ్యులర్ విఆర్వోను నియమించాలని గుంతకల్లు ఆర్డిఓకు, గుంతకల్లు తహశీల్దారులకు గ్రామీణ పౌర సేవా సమితి సభ్యులు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెగ్యులర్ విఆర్వో లేకపోవడంతో గ్రామం నందు అనేక రకాల సేవలు పొందడానికి ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని, ఈ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సత్వరమే విఆర్వోను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు బాల్ రాజ్, లాల్ రెడ్డి (పారా లీగల్ వాలెంటీర్) రామచంద్ర, సి సురేష్ మొదలగు సభ్యులు పాల్గొన్నారు.

## గుత్తిని కరువు మండలంగా ప్రకటించాలి



**గుత్తి, మేజర్ న్యూస్ :** గుత్తి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని సిపిఐ రైతు సంఘం నాయకులు సోమవారం ఆందోళన చేపట్టారు. రాష్ట్ర రైతు సంఘం పిలుపు మేరకు గుంతకల్లు నియోజకవర్గం రైతు సంఘం అద్యక్షులు వేంకటరాముడు అద్వర్యంలో గుంతకల్లు నియోజకవర్గం సిపిఐ సహయ కార్యదర్శి రమేష్, సిపిఐ గుత్తి మండల కార్యదర్శి రామదాసు, గుత్తి మండలాన్ని కరవు మండలంగా ప్రకటించాలని తహశీల్దార్ డి ఓబులేసు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో 31 మండలాల్లో కేవలం 7మండలాలను మాత్రమే ప్రకటించి మిగిలిన 24 మండలాలను వదిలివేశారని విమర్శించారు. జిల్లా రైతాంగాన్ని అదుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి గా విఫలమైందన్నారు. గుత్తి మండలం ప్రతి సంవత్సరం అతివృష్టి అనావృష్టి కారణంగా రైతులు నష్టల్లో కురుకపోయి సతమతమవుతున్న పరిస్థితిలలో గుత్తి మండలాన్ని కరువు మండలాల జాబితా నుండి తొలగించడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. గుత్తి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించేవరు ఉద్యమాలు చేపడతమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి నజీర్, లాలెప్ప, రామకృష్ణ తో తదితరులు పాల్గొన్నారు.

## నేడు మున్సిపల్ కార్యాలయంలో స్వయం ఉపాధి మహిళలతో సమావేశం

**తాడిపత్రి మేజర్ న్యూస్:** పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో స్వయం ఉపాధి (వ్యాపారం) చేసుకునే మహిళలతో నేడు మంగళవారం సాయంత్రం 4.30 గంటలకు సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మహిళల అభివృద్ధి కొరకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావే శానికి బట్టల వ్యాపారం చేసుకునేవారు. ఫ్యాన్సీ స్టోర్స్, బ్యూటీ పార్లర్ నడుపుకునేవారు. డిజైనింగ్ వర్క్స్ చేసుకునేవారు. బంగారుషాపు యజమానులు, స్వచ్ఛంధ మహిళా సంఘాలవారు తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వినతుల వెల్లువ

**అర్జీలు స్వీకరించిన డిప్యూటీ తహశీల్దార్ సూర్యప్రతాప్ యాదవ్**

**గ్రీవెన్స్‌కు హాజరుకాని అధికారులు**



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్య పరిష్కార వేదికలో పలు వినతులను డిప్యూటీ తహశీల్దార్ సూర్యప్రతాప్ యాదవ్ స్వీకరించారు, భూముల సమస్యలపై పలు అర్జీలు వచ్చాయని, వాటి ఆధారాలు చూసి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ తహశీల్దార్ సూర్యా ప్రతాప్ యాదవ్, పశు వైద్య శాఖ అధికారి శ్వేత, ఐకెపి వెలుగు సిబ్బంది ఒకరు మాత్రమే కార్యక్రమానికి హాజరయ్యారు. ఏ ఒక్క అధికారి కూడా సరిగా హాజరు కాకపోవడంతో సమస్యలను అర్జీల రూపంలో రాసి ఇచ్చేందుకు వెళితే అధికారులు లేక వెనక్కి తిరిగి రావాల్సిన పరిస్థితి తయారైంది. పై అధికారులు స్పందించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు



**తాడిపత్రి, మేజర్ న్యూస్ :** తాడిపత్రి మండల పరిధిలోని రావి వెంకటం పల్లికి చెందిన భాస్కర్ నాయుడు మరియు నారాయణస్వామిలు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. పూర్తి వివరాలు ఇలా. భాస్కర్ నాయుడు, నారాయణస్వామిలు రావి వెంకటం పల్లి నుంచి ఎర్రగుంటపల్లి గ్రామానికి వెళ్తుండగా సోమవారం ఉదయం 10 గంటల సమయంలో వారి వాహనం సిద్ధార్థ డిగ్రీ కాలేజీ వద్దకి రాగానే వెనకవైపు నుంచి ఒక వ్యక్తి కెటిఎమ్ మోటార్ బైక్ లో వేగంగా వచ్చి వారి వాహనాన్ని ఢీకొట్టగా, వారిద్దరూ కిందపడి ఇద్దరికీ గాయాలయ్యాయి. హుటాహుటిని వారిద్దరిని తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు.

### అసంపుర్తిగా ఉన్న రైల్వే వంతెనలను

## సత్వరం పూర్తి చేయండి

**శాసన సభ్యులు కాలవ శ్రీనివాసులు**



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం పట్టణంలో అసంపుర్తిగా ఉన్న రైల్వే వంతేనలను సత్వరం పూర్తి చేయాలని స్థానిక శాసన సభ్యులు కాలవ శ్రీనివాసులు రైల్వే ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం బెంగళూరులో నైరుతి రైల్వే విభాగం ముఖ్య కార్యనిర్వహణ అధికారి అజయ్ శర్మను కలిసి ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో రాయదుర్గం పట్టణంలో అనంతపురం – కనేకల్లు రహదార్లపైన రెండు రైల్వే వంతెనల పనులను ప్రారంభించిన విషయాన్ని ఆయనకు గుర్తు చేశారు. సదరు రెండు వంతెనలు అర్ధాంత రంగా ఆగిపోయిన కారణంగా ప్రస్తుతం అవి నిరుపయోగంగా మారాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తీవ్ర ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో రెండు వంతెనలకు అయ్యే ఖర్చు రైల్వే శాఖ భరించాలని కాలవ కోరారు. రెండు వంతెనలు పూర్తి అయితే రాయదుర్గం పట్టణంలో ట్రాఫిక్ సమస్య తొలిగిపోతుందన్నారు. కావున సాధ్యమైనంత త్వరగా నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని కోరారు. రాయదుర్గం గొల్లపల్లి రోడ్డులో కూడా రైలు వంతెన నిర్మాణ అవసరం ఉందన్నారు. ఈ పనులకు కావాల్సిన నిధులను వచ్చే ఆర్థిక సంవత్సరంలో మంజూరయ్యే విధంగా ప్రతిపాదనలు రైల్వే బోర్డుకు పంపాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. రైల్వే ముఖ్య పాలనాధికారితో జరిగిన సమావేశంలో రైల్వే చీఫ్ ఇంజినీర్ సరోజ్, డిప్యూటీ చీఫ్ ఇంజినీర్ మూర్తి రాజ్ లు పాల్గొన్నారు.

## పప్పుశనగ పంటలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల పరిధిలోని ఎన్ హనుమాపురం గ్రామం నందు సోమవారం పప్పు శనగ పంటను వ్యవసాయ అధికారులు శాస్త్రజ్ఞులు పరిశీలించారు. ఎన్ హనమాపురం గ్రామం నందు పప్పు శనగ పంటకు సాయంకాల సమయంలో మిడతలు ఆశ్రయించి పంటను నాశనం చేస్తున్నాయని స్థానిక వ్యవసాయ అధికారులతో తమ గోడు విన్నవించగా స్పందించిన వ్యవసాయ అధికారులు సోమవారం జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ, కళ్యాణ్‌దుర్గం వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం వ్యవసాయ సంచాలకుల లక్ష్మ నాయక్, యువ శ్రవణ్ కుమార్ పరిశీలించారు. పప్పుశనగ పంట పది నుండి 15 రోజులు దశలో ఉంది. ఈ పంటకు మిడతల ఆశ్రయించి మొక్కల మొదలను కత్తిరించడం వలన పంట నష్టం జరిగిందని వ్యవసాయ అధికారులు గుర్తించారు. మిడతలను అరికట్టడానికి రైతులు సామూహికంగా చరల చేపట్టాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ చినరాయుడు, డాక్టర్ శిరీష రైతులకు సూచించారు. సాయంత్రం సమయంలో గుట్టలు దగ్గర మంటలు వేయడం మేర్లను శుభ్రపరచుకోవడం పక్షిస్తావరాలను ఏర్పాటు చేయడం ద్వారా మిడతల నుండి పంటలను కాపాడుకోవచ్చు అన్నారు. మలాథియన్ లేదా డెల్టా మెథ్రిన్ అనే పొడి మందులను ఒక కేజీ వరి పొట్టలో ఐదు గ్రాముల పొడి కలిపి పప్పు శనగ ఎకరాని పొలానికి 40 కేజీల చొప్పున ఈ పొడిని పంటకు చల్లాలని సూచించారు. రామాంజనేయులు సన్నతిప్పన్న, గోపాల్, తిమ్మప్ప, లాల్మోహన్ పొలాలలో పరిశీ లించారు. మిడతలు పంట పొలాలను నాశనం చేశాయని గుర్తించినట్లు తెలిపారు.

## ఎస్సీ ,ఎస్టీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం చేయాలి

**రాష్ట్ర హెూంశాఖ మంత్రికి ఎమ్మార్పీఎస్ నాయకులు విజ్ఞప్తి**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఎస్సీ ,ఎస్టీ కేసులను త్వరితగతిన విచారించి బాధితులకు సత్వర న్యాయం చేయాలని రాష్ట్ర హెూంశాఖ మంత్రి వి అనితకు సోమవారం నగరంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి ఆధ్వర్యంలో ప్రతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అక్కులప్ప మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కేసుల్లో కాలయాపన జరుగుతుందని, వేగంగా పరిష్కారం కావడంలేదని, బాధితులకు న్యాయ విచారణలో వేగం పెంచి సత్వరమే న్యాయం జరిగేలా చూడాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల ప్రధాన కార్యదర్శి ఎం సుంకన్న, యువసేన నాయకులు నరసింహులు, వెంకటేష్ పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను

## నాణ్యతగా పరిష్కరించాలి

**- జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**



**అనంతపురం మేజర్ న్యూస్:** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అర్జీలను స్వీకరించారు.జాయింట్ కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఏ.మలోల, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 383 అర్జీలను జాయింట్ కలెక్టర్ స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి పెండింగ్ ఉంచకుండా సకాలంలో అర్జీలకు పరిష్కారం చూపించాలన్నారు. అర్జీల పరిష్కారంపై ఎప్పటికప్పుడు ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. పెన్షన్ల పంపిణీలో ఉత్తమ పనితీరు కనపరచిన ఎంపిడిఓలు, మండల నోడల్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందికి సర్టిఫికెట్ల పంపిణీ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీలో ఉత్తమ పనితీరు కనపరచిన ఎంపిడిఓలు, మండల నోడల్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందికి జాయింట్ కలెక్టర్ సర్టిఫికెట్లను అందించారు. ఈ ఏడాది అక్టోబర్ 1వ తేదీన ఒకటవ రోజు 98.59 పెన్షన్లను పంపిణీ చేసిన డి.హీరేహాల్ మండలం ఎంపీడీఓ ఎస్.దాసానాయక్, అదే నెల డి.హీరేహాల్ మండలంకు సంబంధించి ఉత్తమ పర్యవేక్షణ మరియు చెల్లింపుల పర్యవేక్షణకు సంబంధించి మండల నోడల్ అధికారి మరియు పిఆర్ఐ సర్కిల్ ఎస్ఈ ఎండి.జహీర్ అస్లాంను, అక్టోబర్ ఒకటో తేదీన ఉదయం 7 గంటలకే 100 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి చేసిన పుట్లూరు మండలం అరకటివేముల సచివాలయం వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్ పి.ప్రతిమకు, అదే నెల ఉదయం ఏడు గంటలకు (గంటన్నరలో) జిల్లాలో అత్యధిక పెన్షన్లను చెల్లించిన కుందుర్పి మండలం కుందుర్పి–1 సచివాలయం గ్రామ సర్వేయర్ వి.వీరాంజనేయులకు శాలువా కప్పి సర్టిఫికెట్లను జాయింట్ కలెక్టర్ అందించారు.ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీలో నవంబర్ 1వ తేదీన ఒకటవ రోజు జిల్లాలోని పామిడి మండలంలో 98.29 పెన్షన్లను పంపిణీ చేసిన ఎంపీడీఓ తేజోష్ణ, పామిడి మండలం ఉత్తమ పర్యవేక్షణ మరియు చెల్లింపుల పర్యవేక్షణకు సంబంధించి మండల నోడల్ అధికారి, చేనేత జౌళి శాఖ ఏడి పి.శ్రీనివాసరెడ్డిని, అలాగే ఒకటవ తేదీన ఉదయం 7 గంటలకే 100 శాతం పెన్షన్లను పంపిణీ చేసిన గుత్తి మండలం కరడికికొండ సచివాలయం ఏఎన్ఎం ఆర్.సునితమ్మ, అదే నెల ఉదయం ఏడు గంటలకు (గంటన్నరలో) జిల్లాలో అత్యధిక (88 శాతం) పెన్షన్లను అందించిన బొమ్మనహాల మండలం ఉద్దేహాల్ గ్రామ సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ సి. సాయికిరణ్‌లకు శాలువా కప్పి సర్టిఫికెట్లను జాయింట్ కలెక్టర్ అందజేశారు. ఉత్తమంగా పనిచేసిన అధికారులను జాయింట్ కలెక్టర్ అభినందించారు.

### విభిన్న ప్రతిభావంతులకు కృత్రిమ కాళ్లు అందజేత

వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కార్పొరేషన్ నుండి హిందూపురంకు చెందిన మాస్కిర్ కు క్యాలిపర్ కృత్రిమ కాళ్లను, గుడివాండ్లపల్లికి చెందిన జయమ్మకు (ఎడమ), ముదిగుబ్బ మండలం ఈదలవారిపల్లికి చెందిన శ్రీరాములుకు కృత్రిమ కాళ్లను జాయింట్ కలెక్టర్ అందజేశారు. 7 వేల రూపాయలు చొప్పున విలువ చేసే కృత్రిమ కాళ్లను జాయింట్ కలెక్టర్ విభిన్న ప్రతిభావంతులు కూర్చున్న చోటుకే స్వయంగా వెళ్లి అందజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ వెంకటసుబ్బయ్య, డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, హార్టికల్చర్ డిడి నరసింహారావు, జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, సిపిఓ అశోక్ కుమార్, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, హెచ్.ఎల్.సి ఎస్ఈ రాజశేఖర్, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, హౌసింగ్ పిడి శైలజ, ఐసిడిఎస్ పిడి బిఎన్.శ్రీదేవి, సర్వే ఏడి రూప్ల నాయక్, డిటిసి వీర్రాజు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిఎంహెచ్ఓ డా.ఈ.బి.దేవి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, వికలాంగుల సంక్షేమ శాఖ ఎడి రసూల్, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### గుంతల రోడ్లు చూసి

## ఏపీకి రావాలంటేనే ప్రజలు భయపడే వారు

**ఐదేళ్ల ప్రజల బాధలకు చంద్రబాబు విముక్తి కల్పించారు**

**రుద్రంపేటలో రోడ్ల మరమ్మత్తులను పరిశీలించిన ఎమ్మెల్యే దగ్గుపాటి**

**మిషన్ పాత్ హెూల్స్ ఫ్రీ ఏపీ కార్యక్రమంపై హర్షం వ్యక్తమవుతోంది**

**పనులు నాణ్యతగా చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్ కు ఆదేశం**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో రోడ్లన్నీ గుంతలమయంగా మారి.. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అర్బన్ నియోజకవర్గంలోని అనంతపురం నియోజకవర్గంలోని రుద్రంపేట పంచాయతీలో నుంచి తగరకుంట వెళ్లే మార్గంలో గుంతలు పడ్డ రోడ్లకు మిషన్ పాత్ హెూల్స్ ఫ్రీ కార్యక్రమంలో భాగంగా మరమ్మతులు చేపట్టారు. ఈ పనులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సోమవారం పరిశీలించారు. రోడ్లు ఎంత మేర దెబ్బతిన్నాయి.. పనులు ఎలా జరుగుతున్నాయన్న దానిపైఆరా తీశారు. మరమ్మతు పనులు నాణ్యతగా చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఈరోడ్డు మార్గంలో వాహనాలు వెళ్లాలంటే గుంతలు రోడ్డు చూసి జంకే వారన్నారు. కేవలం ఇది ఒక్క రోడ్డు మాత్రమే కాదని.. రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో రహదారులు ఇలానే ఉన్నాయన్నారు. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు 860కోట్లతో మిషన్ పాత్ హెూల్స్ ఫ్రీ ఏపీ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ప్రస్తుతం ఈ రోడ్ల మరమ్మతుల చేస్తుండటంతో ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోందన్నారు. గత ప్రభుత్వంలో లాగా ప్రజా సమస్యల్ని గాలికొదిలేయలేదన్నారు. ఈ ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రజా సమస్యలు తీర్చడంలో కూడా ముందుందని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారి కాటమయ్య, టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, మాజీ ఎంపిపి శ్రీనివాస రెడ్డి, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కుచి హరి, టిడిపి నాయకులు భక్తవత్సలం నాయుడు, ఎస్ఎం భాష, కొత్తకోట ఖాసిం, వెంకటరాముడు, బోయపాటి బాలప్ప, కనకలపాటి కరుణాకర్, దబ్బర కొండయ్య, సుధాకర్, ఉప్పర ఆది, తలారి పోతులయ్య టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### చేతివాటం ప్రదర్శిస్తున్న

## 108 సిబ్బందిపై చర్యలు

**• విధుల నుంచి తొలగించిన ఉన్నతాధికారులు • రాష్ట్ర వ్యాప్తంగా చర్చ**




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** చేతివాటం ప్రదర్శిస్తున్న 108 సిబ్బందిపై 108 ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. 'సూర్య' దినపత్రికలో సోమవారం ప్రచురితమైన చేతివాటం ప్రదర్శిస్తున్న 108 సిబ్బంది కథనానికి స్పందిస్తూ నార్పల 108 సిబ్బంది నాగేంద్ర, రాజేష్ లను విధులనుంచి తొలగించారు. చేతివాటం ప్రదర్శిస్తున్న సంగతి వాస్తవమేనని సంబంధిత బాధితుల వివరణతో వారిపై చర్యలు తీసుకున్నారు. 108 వాహనాల పరిధిలో ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. ఈ అంశానికి సంబంధించి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అత్యంత పకడ్బందీగా విచారణ చేసి సంబంధిత వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు వారు తెలిపారు.

**రాష్ట్రవ్యాప్తంగా చర్చ**

108 సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్న అంశానికి సంబంధించి కథనం ప్రచురితం అవడంతో అనంతపురం జిల్లా 108 వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికార యంత్రాంగానికి మెయిల్ ద్వారా సమాచారాన్ని అందించారు. వారిని వెంటనే విధుల నుంచి తొలగించాలని ఆదేశాలను జారీ చేశారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలకు వెనకాడబోమని వారు హెచ్చరించారు. 108 వాహనాల పనితీరు సిబ్బంది వ్యవహరిస్తున్న తీరుతో తీవ్రంగా దుమారం రేగింది. 108 లో వచ్చేవారు సేవలను వినియోగించుకోవాలని వారు సూచించారు. సిబ్బందికి ఎలాంటి పరిస్థితులలోనూ డబ్బులు చెల్లించరాదని తెలియజేశారు.

సూర్య కథనానికి స్పందన

## ఉచిత డిఎస్సీ శిక్షణ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 10న స్క్రీనింగ్ టెస్ట్

**– జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ సాధికారత అధికారి కుష్బు కొఠారి**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల ద్వారా గుర్తింపు పొందిన ప్రైవేట్ శిక్షణ సంస్థల నుంచి ఉచిత వసతి, భోజన సౌకర్యాలతో డిఎస్సీ శిక్షణ కోసం ధరఖాస్తు చేసుకున్న ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులకు ఈనెల 10న స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ సాధికారత అధికారి కుష్బు కొఠారి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థుల ధరఖాస్తు గడువు అక్టోబర్ 27తో ముగిసిందని, తదుపరి అర్హులైన అభ్యర్థులు సంబంధిత పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవడం జరిగిందని తెలిపారు. నమోదు చేసుకున్న అభ్యర్థులందరు తప్పనిసరిగా 10న స్క్రీనింగ్ టెస్ట్‌కు హాజరు కావాలని ఆమె తెలిపారు.

## టవర్ క్లాక్ బ్రిడ్జిని నిత్యం శుభ్రంగా ఉంచాల్సిందే..

**– అనంతపురం మేయర్ మహమ్మద్ వసీం సలీం**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం టవర్ క్లాక్ వద్ద ఉన్నటువంటి బ్రిడ్జిని ప్రతిరోజు శుభ్రంగా ఉండే విధంగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని అనంతపురం మేయర్ మొహమ్మద్ వసీం సలీం సూచనలు చేశారు. సోమవారం ఉదయాన్నే మేయర్ అనంతపురం నగరంలోని పలు డివిజన్లను పరిశీలించారు. అనంతపురంలోని టవర్ క్లాక్ బ్రిడ్జిపై చెత్త ఉండడంతోపాటు, చెత్త కుప్పలు ఎత్తకుండా అలాగే ఉంచడంతో అది మళ్లీ గాలికి రోడ్డుమీదికి వస్తుందని రాబోవు రోజుల్లో ఇలాంటి పరిస్థితి ఉండకూడదు అని పారిశుధ్య విభాగం అధికారులను ఆదేశించారు. అనంతపురం అనగానే టవర్ క్లాక్‌తో పాటు వైయస్సార్ ప్రభుత్వ హయాంలో నిర్మించినటువంటి బ్రిడ్జి గుర్తుకు వస్తుందన్నారు. ఈ రెండు అనంతపురం కు ఐకాన్లుగా ఉండడంతో ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అనంతపురం ప్రజలతోపాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వాళ్ళు బ్రిడ్జి మీద వెళ్లగానే పరిశుభ్రంగా ఉంటే మరింత ఆహ్లాదంగా చూడడానికి కనిపిస్తుందన్నారు. అనంతపురం నగరపాలక పారిశుధ్య విభాగం ఆధ్వర్యంలో తప్పనిసరిగా బ్రిడ్జి మీద శుభ్రంగా ఉండడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాల న్నారు. లక్ష్మీ నగర్,కోవూరు నగర్, మారుతి నగర్ లో పారిశుధ్యంపనులు పరిశీలించారు. డ్రైనేజీలు శుభ్రంగా ఉంచడంతోపాటు ఎక్కడ నీరు నిలువ ఉండకుండా జాగ్రత్త పడాల న్నారు. దోమలు లేకుండా ఫాగింగ్ ఎప్పటికప్పుడు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సైపుల్ల బేగ్, కమల్ భూషణ్, ఎంహెచ్ఓ విష్ణుమూర్తి పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : వ్యవసాయ కూలీల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బి.కేశవరెడ్డి ఆధ్వర్యంలో అధికారులకువ ఇనతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు పశువులు కొనుగోళ్ళు,దాణా, మందుకొనుగోళ్లపై సబ్సిడీ ఇవ్వాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం,గోకులాలు ఏర్పాటు, పశువులు మేత కోసం బంజరు భూములు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టి రంగయ్య, గిరిజన సమాఖ్య నాయకులు వై ఎల్ రామాంజనేయులు, జిల్లా ఆఫీస్ బేరర్స్ వీటి తిరుపాలు, పెరుగు సంగప్ప,బండారు శివ. సూర్యనారాయణ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారుల సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ఆర్జీదారుల సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇస్తున్నట్లు అనంతపురము అర్బన్ తహశీల్దార్ హరికుమార్ తెలియజేశారు. అర్బన్ తహశీల్దార్ హరికుమార్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి ఆర్జీలు స్వీకరించారు. పలువురు ప్రజలు కుల,ఆధాయ ధృవీకరణ పత్రాలు ఆర్జీలు అందచేశారు. తహశీల్దార్ హరికుమార్ మాట్లాడుతూ అర్బన్ పరిధిలోని ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యలు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆర్జీలు అందచేస్తే త్వరితగతిన సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్, ఐసీడీఎస్, పలు శాఖ అధికారులు హాజరు కాగా, విద్య,విద్యుత్,సీఎస్‌డిటి,తదితర ప్రధాన శాఖ అధికారులు కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదికకు హాజరు కాలేదు.

# సహకార, సాగునీటి ఎన్నికలలో కూటమి అభ్యర్థులను గెలిపించుకుందాం

### –త్వరలో నియోజకవర్గ స్థాయి సమీక్షలు



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లాలో త్వరలో జరగబోవు సహకార, సాగునీటి సంఘాల ఎన్నికలలో కూటమి తరపున పోటీ చేసే అభ్యర్థులను అత్యధికంగా గెలిపించుకునేందుకు కృషి చేద్దామని జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం ఆయన పుట్టపర్తిలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ఐక్యతకై ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, నియోజకవర్గ స్థాయిలో సమీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల పరిధిలో టిడిపి, బిజెపి, జనసేన కూటమి నాయకుల మధ్య సఖ్యత ఉండడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఒకటి, రెండు నియోజకవర్గాల పరిధిలో చిన్న చిన్న సమస్యలు ఉన్నాయని వాటిని అధిగమించి, జిల్లాలో త్వరలో జరగబోవు సహకార, సాగునీటి సంఘాల ఎన్నికలలో కూటమి తరుపున పోటీ చేసే అభ్యర్థులనే అత్యధికంగా గెలిపించుకునేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇందుకోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుపాటి పురుందేశ్వరి సహకారం, సూచనల మేరకు పని చేయడం జరుగుతుందన్నారు.ఇదే సందర్భంలో టిడిపి చేపట్టిన సభ్యత నమోదు కార్యక్రమం పై కూడా ప్రత్యేకంగా చర్చించడం జరిగింది అన్నారు. ఎన్నికల ముందు పార్టీ కోసం కష్టించి పనిచేసిన కూటమిలోని నాయకులకు, కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇచ్చి న్యాయం చేసే విధంగా కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం కోసం, ఐటీ రంగ అభివృద్ధి కోసం చేస్తున్న కృషి ఎంతో ఉందని మంత్రి అన్నారు.శ్రీ సత్యసాయి జిల్లాకు సంబంధించి ఏడు నియోజకవర్గాల పరిధిలో కూటమిని మరింత పటిష్ట పరచడంలో భాగంగా త్వరలోనే నియోజకవర్గాల వారీగా అవగాహన సదస్సులు నిర్వహించి చిన్న చిన్న సమస్యలను పరిష్కరిస్తూ రాష్ట్రంలో కూటమిని తిరుగులేని శక్తిగా తయారుచేయలనేదే తమ లక్ష్యమన్నారు. సమావేశంలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి, సత్య కుమార్ యాదవ్, బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత, ఎంపీ. పార్థసారథి, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, కందికుంట వెంకటప్రసాద్, ఎమ్మెస్ రాజు, పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యే యామిని బాల తదితరులు పాల్గొన్నారు.

## నేడు అబ్దుల్ కలాం సెమినార్‌లో సదస్సు ప్రారంభం..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం లో ఈనెల 5వ తేదీ నుండి ఏడవ తేదీ వరకు మూడు రోజుల పాటు అబ్దుల్ కలాం సెమినార్ లో సిఎస్ఇ విభాగం, ఏ ఐ సి టి ఈ వారి ఆధ్వర్యంలో ఆధునిక కంప్యూటింగ్ సదస్సు నిర్వహిస్తున్నట్లు సదస్సు కోఆర్డినేటర్ ఆచార్య శివశంకర్, కో కోఆర్డినేటర్ ఆచార్య రాజశేఖర్ తెలిపారు. జేఎన్టీయూఏ ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన్ రావు ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరవుతారని కళాశాల ప్రిన్సిపాల్ చెన్నారెడ్డి అధ్యక్షత వహిస్తారని తెలిపారు. 7వ తేదీన ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిజిస్టర్ ఆచార్య ఎస్ కృష్ణయ్య హాజరవుతారని, ఈ సదస్సులో నిపుణుల ప్రసంగాలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వంటివి ఉంటాయని కోఆర్డినేటర్లు తెలిపారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు..

**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని వ్యవసాయ శాఖ సిబ్బంది ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం ఒడిసి మండల కేంద్రంలో కదిరి సత్య నారాయణ, డి ఆర్ సి సహాయ వ్యవసాయ సంచాలకులు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించినట్లు మండల వ్యవసాయ అధికారి వెంకటరమణ చారి తెలిపారు. ఈ చట్టం ద్వారా సమాచారం కోరినప్పుడు 30 రోజుల లోగా అడిగిన సమాచారాన్ని అందజేయాలని సూచించారు. అధికార యంత్రాంగం పారదర్శకత జవాబుదారితనం ఉన్న సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి ఇచ్చేందుకు పౌరులకున్న హక్కును చట్ట బద్ధం చేయడం జరిగిందన్నారు. అనంతరం ఒడిసి మండలంలో అధికారులు కంది పంట పరిశీలన చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ వెంకటేష్, రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.




## ఘనంగా కస్తూరి ఫిజియోథెరపీ కళాశాల గ్రాడ్యుయేషన్ డే

**– హాజరైన ఎంపీ లక్ష్మీనారాయణ**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరం లోని కస్తూరి ఫిజియోథెరపీ కాలేజ్ నందు జరిగిన గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ , కర్నూల్ హెూంగార్డు ఎస్పీ మహేష్ పాల్గొని గ్రాడ్యుయేట్ అయిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో , ప్రిన్సిపాల్ డా.ప్రహ్లాద్, సెక్రటరీ డా. సుదర్శన్, డా.ఆత్మారాం, డా.చైతన్య, కాలేజ్ సిబ్బంది, పాల్గొన్నారు.

## హెూంమంత్రిని కలిసిన ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా అనంతపురం నగరానికి విచ్చేసిన రాష్ట్ర హెూంశాఖ, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనితను శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సోమవారం పుష్ప గుచ్ఛాలు అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు.నియోజకవర్గ పరిధిలోని పోలీసు స్టేషన్ ల యందు పోలీసు అధికారులుకు వాహనాలు కొత్తవి మంజూరు చేయాలని, స్టేషనరీ సామగ్రి కొరకు ఇచ్చు నిధులు పెంచాలని, జనాభా కు తగ్గట్టుగా అదనపు పోలీసులను కేటాయించాలని కోరారు. అలాగే మహిళా పోలీసుల సంఖ్య ను కూడా పెంచాలని మంత్రి గారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బండారు కిన్నెరా శ్రీ,ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసానాయుడు, రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి కాటప్ప గారి రామలింగారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు పసుపల శ్రీరామ్ రెడ్డి, టీసీ బాబు పాల్గొన్నారు.



# రాప్తాడు నియోజకవర్గ సమస్యలు పరిష్కరించండి..

**-ఇన్‌ఛార్జి మంతి అనగానికి**
**ఎమ్మెల్యే పరిటాల సునీత పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి..**
**-కచ్చితంగా సమస్యల్ని పరిష్కరిస్తామన్న మంత్రి సత్యప్రసాద్**



**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు నియోజవర్గంలో చెన్నేకొత్తపల్లి, ఆత్మకూరు రెండు మండలాల్ని కరవు మండలాల జాబితాలో చేర్చడంతో పాటు పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను వెంటనే నిర్మాణం చేపట్టాలని శ్రీ సత్యసాయి జిల్లా ఇన్ ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. శ్రీసత్యసాయి జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన ఏన్డీఏ సమన్వయ కమిటీ సమావేశం, జిల్లా సమీక్షా సమావేశాల్లో ఆమె పాల్గొన్నారు. ముందుగా మంత్రి అనగాని సత్యప్రసాద్, టిటిడి బోర్డు సభ్యులుగా నియమింపబడిన మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజుని శాలువాతో సత్కరించారు. అనంతరం సొంత వ్యవసాయ క్షేత్రంలో పండిన సీతాఫలం పండ్లను అందజేశారు. అనంతరం రాప్తాడు నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై ఇన్ ఛార్జి మంత్రి అనగానికి వినతి పత్రం అందజేశారు. శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని చెన్నేకొత్తపల్లి మండలాన్ని, అనంతపురం జిల్లా పరిధిలోని ఆత్మకూరు మండలాన్ని కరువు మండలాల జాబితాలో చేర్చాలన్నారు. కనగానపల్లి మండలంలో సోలార్ లేక గాలి మరల పరిశ్రమలు నెలకొల్పే అవకాశం ఉందని.. ఆదిశగా చర్యలు తీసుకోవాలని సునీత విజ్ఞప్తి చేశారు. అలాగే రామగిరి బంగారు గనులను తెరిపించాలని.. ఎన్నికల ముందు మనం హామీ ఇచ్చామని గుర్తు చేశారు. గత అక్టోబర్ 21 వ తేదీ అర్ధరాత్రి కురిసిన భారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతులను, ప్రజలను ఆదుకోవాలని... కనగానపల్లి, బండమీదపల్లి చెరువులను మరమ్మత్తు చేయాలన్నారు. దీనిపై మంత్రి సత్యప్రసాద్ సానుకూలంగా స్పందించారు.

### పలు అంశాలపై ప్రస్తావన..

మధ్యాహ్నం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న పరిటాల సునీత నియోజకవర్గంలోని పలు అంశాల గురించి ప్రస్తావించారు. 2019లో మంత్రి నారా లోకేష్ రాప్తాడు నియోజకవర్గంలో ఈ.ఏ.పి నిధులతో 36 రోడ్డు పనులకు సుమారు 40కోట్ల నిధులు ఇచ్చారన్నారు. కానీ ప్రకాష్ రెడ్డి అతని సోదరులు కమీషన్ల కోసం.. పనులు ప్రారంభించిన సబ్ కాంట్రాక్టర్ ను బెదిరించడం వలన వారు పనులు చేయకుండా వెళ్లిపోయారన్నారు. రైతులు చాలా రోజులుగా డబ్బులు చెల్లించి.. ట్రాన్స్ఫర్మర్లు, మెటీరియల్ కోసం ఎదురు చూస్తున్నారన్నారు. వెంటనే ప్రధాన్యత వారిగా ట్రాన్స్ ఫార్మర్లు, మెటీరియల్ వచ్చేలా చూడాలని సునీత మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.

# బత్తలపల్లి మండలాన్ని కరవు మండలాల జాబితాలో చేర్చండి

**-ఇన్ ఛార్జి మంత్రి సత్యప్రసాద్‌కు పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి**



**ధర్మవరం, మేజర్ న్యూస్:** ఈ ఏడాది ఖరీఫ్ లో తీవ్రంగా పంట నష్టం వాటిల్లిన బత్తలపల్లి మండలాన్ని కరవు మండలాల జాబితాలో చేర్చాలని.. శ్రీసత్యసాయి జిల్లా ఇన్ ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ కు ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. పుట్టపర్తిలోని సాయి ఆరామమ్ ఫంక్షన్ హాల్లో జరిగిన ఎన్డీఏ ముఖ్య నాయకులతో జరిగిన సమావేశంలో శ్రీరామ్ పాల్గొన్నారు. ముందుగా మంత్రి అనగాని సత్యప్రసాద్, టిటిడి బోర్డు సభ్యులుగా నియమింపబడిన మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజుని శాలువాతో సత్కరించారు. అనంతరం సొంత వ్యవసాయ క్షేత్రంలో పండిన సీతాఫలం పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా ధర్మవరం నియోజకవర్గంలోని సమస్యల్ని ఇన్ ఛార్జి మంత్రి సత్యప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. ఇందులో ముఖ్యంగా ధర్మవరం నియోజకవర్గంలోని మూడు మండలాలను కరవు మండలాల జాబితాలో చేర్చారని.. కానీ నియోజకవర్గంలో మొత్తం అన్ని మండలాల్లోనూ తీవ్ర కరవు పరిస్థితులు ఉన్నాయి. కావున నియోజకవర్గంలోని బత్తలపల్లి మండలాన్ని కూడా కరవు మండలాల జాబితాలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ 21 వ తేదీ అర్ధరాత్రి కురిసిన భారీ వర్షాలవల్ల రైతులు, చేనేతలు, సామాన్య ప్రజలు తీవ్రంగా నష్టపోయారని.. వారికి పరిహారం అందించాలన్నారు. ముదిగుబ్బ మండలంలోని జిల్లేడు బండ రిజర్వాయర్ కోసం భూములిచ్చిన రైతులకు నేటి ధరల ప్రకారం పరిహారం మంజూరు చేసి ప్రాజెక్ట్ నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. నేతన్నలకోసం ప్రత్యేక చేనేత క్లస్టర్ ఏర్పాటు చేసి.. చేనేత కార్మికులను ఆదుకోవాలని శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. దీనిపై ఇన్ ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ సానుకూలంగా స్పందించారు. అన్ని అంశాలను పరిశీలించి.. పరిహారం వచ్చేలా చూస్తామని హామి ఇచ్చారు.

### తహశీల్దారు

# కార్యాలయం వద్ద రైతుల ధర్నా

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని తుంగోడు పంచాయతీ సర్వే నెంబర్ 28లో వెల్దడకల కూకట్మానుపల్లి చిన్న బాబాయి పల్లి తుంగోడులో 30, 40 సంవత్సరాల నుండి సాగులో ఉన్న వ్యవసాయ కూలీలకు పట్టాదార్ పాసు పుస్తకాలు ఇవ్వాలని తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు సోమవారం రైతులకు మద్దతుగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి మాట్లాడుతూ తుంగోడు పంచాయితీ సర్వేనెంబర్ 28లో గత 30 40 సంవత్సరాల నుండి వ్యవసాయ కూలీలు పేదలు సాగు చేసుకుని జీవనం కొనసాగించేవారు ప్రభుత్వాలు మారినా పేదల తలరాతలు మారలేదని పలుమార్లు సంబంధిత అధికారులకు అర్జీల రూపంలో విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని ఏడు విడతల భూ పంపిణీ కార్యక్రమంలో పలుమార్లు అర్జీలు ఇచ్చిన ఫలితం లేకుండా పోయిందని ఏ ప్రభుత్వం మారినా పేదలకు ఒక సెంటు భూమి కూడా ఇవ్వకుండా మట్టి మాఫియా ఇసుక మాఫియా ప్రభుత్వ భూములను కబ్జా చేయడం వారి స్థిరా ఆస్తులు పెంచుకోవడం తప్ప పేదలకు ఒక సెంటు భూమి ఇచ్చిన పాపాన పోలేదు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం సంబంధిత అధికారులకు తుంగోడు పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 28లో పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించాలని అదేవిధంగా మండల ఉపతహసిల్దార్ రెడ్డి శేఖర్ కు సమస్యలతో కూడుకున్న వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుంగోడు భూ పోరాట సాధన కమిటీ నాయకులు అధ్యక్షులు రత్నమ్మ, ఉపాధ్యక్షులు బాబయ్య, ప్రధాన కార్యదర్శి భాస్కర, సహాయ కార్యదర్శి ఓబుల్ రెడ్డి, ఉపాధ్యక్షులు సి చంద్ర, సురేషు, బాబయ్య, ఆంజనేయులు, అశ్వర్థప్ప, గంగ రత్నమ్మ, రంగమ్మ, లక్ష్మమ్మ, ఏం రామాంజనేయులు, ఎన్ ఆదెబ్బ, నక్కల శ్రీరామప్ప, అరుణ, కోమలమ్మ, అంజనమ్మ, నూర్జహాన్ తదితర సాగులో ఉన్న పేద మహిళ రైతులు పాల్గొన్నారు.



### రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్

# పోటీలకు ధర్మవరం క్రీడాకారుల ఎంపిక



**ధర్మవరం మేజర్ న్యూస్:** రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ధర్మవరం క్రీడాకారులు ఎంపికైనట్టు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల పీడీ నాగేం ద్ర తెలిపారు. అనంతపురంలో గత నెలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ అండర్-14,17,9 విభాగాలలో తమ పాఠశాలకు చెందిన మనోజ్, అశోక్, సాయిప్రసాద్, చిరంజీవి, నిఖిల్లు ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక య్యారన్నారు. అండర్-14 విభాగంలో అన్నమయ్య జిల్లా అంగల్లులో ఈ నెల 6,7 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో మనోజ్, అశోక్, అండర్-17 విభాగంలో రాజమండ్రిలో ఈనెల 9,10 తేదీలలో సాయి ప్రసాద్, అండర్-19 విభాగంలో ఏలూరు జిల్లా పెద్దవేలో ఈనెల 9,10 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో చిరంజీవి, నిఖిల్లు పాల్గొంటున్నారని పీడీ తెలి పారు. వీరిని బాల్ బ్యాడ్మింటన్ అసోషియేషన్ అధ్యక్ష ప్రదానకార్యదర్శులు సీతారాం, రమేశ్ బాబుతోపాటు పీడీ అభినందిచారు.

# మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్‌ను కలిసిన వైసిపి నాయకులు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు సోమవారం మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. సత్యసాయి జిల్లా వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ సమన్వయకర్త ఉషశ్రీ చరణ్ స్వగృహంలో సీనియర్ వైసీపీ నేత రమాకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గోవిందమ్మ గారి శ్రీనివాసులు, ఎంపీటీసీ అంజి (సాయిరాం), జెసిఎస్ కన్వీనర్ షేక్ ఇమామ్ వలి, వార్డు సభ్యులు గూడూరు రమేష్, మురళి, వైసీపీ నాయకులు రఘునాథరెడ్డి, కురుబరామంజి, దేవాంగం శివప్రసాద్, మంగళ వెంకటేష్ , బాబావాలి, బోయ భాస్కర్, తదితరులు తో ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఒక్కరిని కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలియజేశారు. ఇప్పటినుండి సైనికుల పనిచేస్తూ పార్టీ అధికారంలో రావడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఉండాలని సూచించారు.

# ఇంచార్జ్ మంత్రి, మంత్రి సవితమ్మకు సత్కారం

**- ఈడిగ సంఘం నాయకులు**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా పర్యటనకు విచ్చేసిన ఇంచార్జి మంత్రి వర్యులు రాష్ట్ర రెవెన్యూ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్‌ను, రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మను పెనుకొండ నియోజకవర్గ ఈడీగ సంఘం నాయకులు బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, ఐ టిడిపి కార్యదర్శి రొద్దం పవన్, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు హరీష్, ఐ టీడీపీ శ్రీ శైలం శ్రీనివాసులు, గోపి,టిడిపి ఈడిగ సాధికారిక డైరెక్టర్ వాన వోలు మహేష్, శేషాపురం సీన, కంచిసముద్రం హరి, వానవోలు చిన్న నాగప్ప, శేషపురం అంజినప్ప తదితరులు ఘనంగా సత్కరించారు.

# ఇంచార్జ్ మంత్రిని సన్మానించిన తెదేపా నాయకులు




**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర రెవిన్యూ రిజిస్ట్రేషన్ స్టాంప్ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను గోరంట్ల తేదేపా నాయకులు సన్మానించారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సత్యసాయిజిల్లా ఇంచార్జ్ మంత్రిగా సత్యప్రసాద్‌ను నియమించడం జరిగింది. నియామకం అనంతరం తొలిసారిగా ఆయన జిల్లా విచ్చేయగా శిల్పారామంలో హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే పార్థసారథి సారథ్యంలో మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డితో పాటు ఇతరులు మంత్రిని పుష్పగుచ్చాలు ఇచ్చి స్వాగతం పలకడంతో పాటు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇంచార్జ్ మంత్రిగా నియామకం కావడం మాకు ఆనందదాయకమని, మీ సారథ్యంలో మా జిల్లా మరింత అభివృద్ధి చేందాలని మండలప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి ఆయనను కోరారు.

## టిడిపి సభ్యత్వ నమోదుకు విశేష స్పందన



కదిరి, మేజర్ న్యూస్:తెలుగుదేశం పార్టీ చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యకర్తలకు జీవితాలకు భరోసా ఇవ్వడం జరుగుతుందని కదిరి తెలుగుదేశం పార్టీ టౌన్ ప్రెసిడెంట్ డైమండ్ ఇర్ఫాన్ అన్నారు. సోమ వారం కదిరి మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు ఇంచార్జి విశ్వనాథ్ ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు ప్రక్రియను అట్టహాసంగా ప్రారం భించారు. పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమం కోసమే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టిడిపి అధిష్టానం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిందన్నారు. నియోజకవర్గంలో పట్టణ, మండలాలకు సంబంధించిన టిడిపి నాయకులు అధిక సంఖ్యలో సభ్యత్వాలను నమోదు చేసి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కి కదిరి నియోజక వర్గాన్ని రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టిని ఆకర్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు పర్వీన్‌భాను, నాయకులు మారుతి, ప్రసన్న, ప్రవీణ్ కుమార్, మారెప్ప పాల్గొన్నారు.

## పెట్టుబడి సాయం అందించాలని సిపిఎం నాయకులు డిమాండ్



తనకల్లు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పిలుపు మేరకు తనకల్లు మండలం బాలసముద్రం గ్రామ సచివాలయం వద్ద పంచాయతీ సెక్రెటరీకి వినతిని అందజేశారు. ఇందులో భాగంగా కూటమి ప్రభుత్వం రైతులకు ఇస్తానన్న 20 వేల రూపాయలు పెట్టుబడి సాయం వెంటనే రైతు ఖాతాలో జమ చేయాలి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి, వరుస కరువులు అతివృష్టి ఒకవైపు అనావృష్టి ఒకవైపు వ్యవసాయం వైపు రైతు చూడాలంటే భయపడే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. 20 సంవత్సరాల నుండి ఇప్పటి వరకు వేరుశనగ పంట ఒక జూదంలా తయారయిందని, తప్ప రైతుకు ఏమని మాత్రం లాభసాటి లేని జీవనం కొనసాగాలంటే ప్రభుత్వం వెంటనే చొరవ చూపి రైతుకు ఖచ్చితమైన గిట్టు బాటు ధర, ఇన్పుట్ సబ్సిడీ రుణమాఫీ రైతులకు 100 శాతం సబ్సిడీతో ఎరువులు విత్తనాలు పంపిణీ చేయాలి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఇక్బాల్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చౌడప్ప యాదవ్, నాయకులు వేమన్న, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తనకల్లును కరువు మండలంగా ప్రకటించాలని జాతీయ రహదారిపై సిపిఐ రాస్తారోకో



తనకల్లు, మేజర్ న్యూస్ : ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల్లో తనకల్లు మండలం కూడా కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రైతుల తో కలిసి జాతీయ రహదారిపై రాస్తారోకో కార్యక్రమాన్ని చేపట్టా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని విధాల వెనుకబడ్డ తనకల్లు మండలం ను కరువు మండలంగా ప్రకటించక పోవడం చాలా దురదృష్టకరమని సిపిఐ మండల కన్వీనర్ రెడ్డప్ప ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తాసి ల్దార్ శోభా సువర్ణమ్మకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కన్వీనర్ రెడ్డప్ప, నాయకులు రవీంద్ర నాయక్, శ్రీనివాసులు, నరసింహులు నాయక్, రవి, వెంకటేష్,శ్రీనివాసులు, చలపతి, చిన్న రెడ్డప్ప, గంగన్న, పాల్గొన్నారు.

## మరవకొమ్మ క్రాసులో శ్రీ రంగరాయల విగ్రహం ఏర్పాటు చేయండి



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం మరవకొమ్మ క్రాసులో చెరువును నిర్మించిన శ్రీ రంగరాయల వారి విగ్రహం ఎర్పాటు చేయాలని కోరుతూ శ్రీరంగరాయల సేవా సమితి ఆధ్వర్యంలో శింగనమ ల తహశీల్దార్ సాకే బ్రహ్మయ్యకు వినతిపత్రం సమర్పించారు. శ్రీ రంగరాయల వారి గుర్తుగా ఆయన పేరు మీద స్థూపం పార్కు ఎర్పాటు చేయాలని కోరారు. శింగనమల తహశీల్దార్ కార్యాలయంలో అధికారులకు రంగరాయల సేవా సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. శ్రీ రంగరాయల చెరువు అనంతపురం జిల్లాలోనే అతిపెద్ద చెరువు అని తెలిపారు. శింగనమల సమీపంలోని జాతీయ రహదారి సమీపంలోనీ చక్రాయపేట పంచాయతీలో చెరువు సమీపంలో 96 సర్వే నెంబరులో ప్రభుత్వ స్థలం ఖాళీ స్థలంలో శ్రీ రంగరాయల విగ్రహం స్థూపం ఆయన పేరు మీద ఉద్యానవనం, పర్యాటక కేంద్రంను ఎర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జక్కల రాంచరణ్ యాదవ్,రమణారెడ్డి, వెంకటేష్ ,ఆదెన్న,నాగరాజు, రంగరాయల సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# మడకశిరను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

### – మంత్రి అనగాని సత్య ప్రసాద్‌కు వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల

**మడకశిర మేజర్ న్యూస్:** మడకశిరను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని స్థానిక శాసనసభ్యులు రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ను సోమవారం వినతి పత్రం ద్వారా విన్నవించారు. రాష్ట్ర ప్రభుత్వం సత్య సాయి జిల్లా కు ఇన్చార్జిగా నియమించిన సందర్భంగా ఆయన జిల్లాకు మొదటి సారిగా సోమవారం విచ్చేస్తున్న సందర్భంగా, శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, గుండుమల ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని కూటమి నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున జిల్లా సరిహద్దు ప్రాంతమైన కోడికొండ చెక్ పోస్ట్ వద్దకు చేరుకొని మంత్రి అనగానీ సత్యప్రసాద్‌కు గజ పూలమాలతో ఘనంగా వారు స్వాగతం పలికారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా శాసన సభ్యులు ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండు మల కలిసి మడకశిర ను రెవెన్యూ



డివిజన్ గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ, మంత్రి అనగాని సత్య ప్రసాద్ కు వినతి పత్రం వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# కృత్రిమ గర్భధారణతో మంచి ఫలితాలు : డిడి

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** పాడి పశువుల పెంపకం చేపట్టే పాడి రైతులు తమ పశు వులకు ఎద ముగిసే సమయంలో కృత్రిమ గర్భధారణ చికిత్స చేయించిన మంచి ఫలితాలు పొందే అవకాశం ఉందని పశుగణాభివృద్ధి సంస్థ కార్య నిర్వహణ అధికారి సుధాకర్ సోమవారం మండల పరిధిలోని సిద్దన్నగారి పల్లెలో నిర్వహించిన ఉచిత పశు గర్భకోస చికిత్స శిబిరంలో తెలిపారు. రాష్ట్రంలో పాల ఉత్పత్తి పశు సంపద అభివృద్ధికి ప్రభుత్వం ఆధునిక సాంకేతిక విధానము లో కృత్రిమ గర్భధారణ కార్యక్రమం చేపట్టిందన్నారు. తక్కువ వ్యయంతో మేలైన రకం జాతి పశువులను పొందవచ్చన్నారు. పశు వులు ఈనెల మూడు నెలలలోపు కృత్రిమ గర్భధారణ చేయిం చవచ్చన్నారు. ఎద సూది వేసిన అనంతరం పశువులకు ఎటువంటి పౌష్టికాహారం అందించాలని వాటి సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. పశువులలో చూడి నిర్ధారణ, తిరిగి ఎదకు వస్తూ కట్టకుండా నిలిచి పోతున్న పశువులు, పూర్తిగా ఎదకు రాని పశువులను వంటి 36 పశువులకు గర్భకోస పరీక్షలు నిర్వహించారు. 50 పశువులకు నట్టాల నివారణ మందులు వేశారు. మరికొన్ని



సాధారణ వ్యాధులకు గురైన పశువులను పరీక్షిం చారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం, ముందస్తు టీకాల గురించి, పశు భీమా గురించి రైతులకు అవగాహన కల్పించారు. గర్భకోశ వ్యాధులతో ఉన్న వాటిని, యద లక్షణాలు ఉన్న పశువులను, చూడి పశువులు గుర్తించి సంబంధిత రైతులకు వాటి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి రామేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి దృష్టికి రెవె న్యూ సమస్యలు : ఎంపీపీ



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండలంలో నెలకొన్న రెవిన్యూ, రైతాంగ సమస్యలు పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగానే సత్య ప్రసాద్ కు వినతిపత్రం అందజేసినట్లు ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ పేర్కొ న్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్ జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం పుట్టపర్తికి రాగా రాష్ట్ర వైద్య విద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తో కలిసి మర్యాదపూ ర్వకంగా కలవడం జరిగిందని, ఈ సందర్భంగా మండలం లో నెలకొన్న చుక్కల భూముల సమస్య కారణంగా వేలాది రైతులు పడుతున్న ఇబ్బందులను, గత ప్రభుత్వం చేపట్టిన భూముల రీ సర్వే ఫలితంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రి దృష్టికి తేవడం జరిగిందన్నారు. వీటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఆయన తెలిపారు.

## విద్యా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తాం

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేస్తామని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షు డు శేషం మహేంద్రలు తెలిపారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని వెంటనే అమలు చేయాలని, ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొం టున్న సమస్యలు పరిష్కరించాలని, హాస్టల్ విద్యార్థులకు సంబంధించి పెండింగ్లో ఉన్న మెస్ పాస్ మార్క్ చార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కారం కోసం నేడు జిల్లా మహాశవులు నిర్వహిస్తున్నట్లు ఆ నాయకులు తెలిపారు. అనంతరం నియోజకవర్గ నూతన కమిటీని ఎంపిక చేశారు. నియోజకవర్గ అధ్యక్షుడిగా దుగ్గిరెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్, గణేష్, భాను, కార్యదర్శిగా గణేష్, సాయి, కార్యదర్శి బన్నీ, సునీల్, కోశాధికారిగా మహేంద్ర లను ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి ప్రకటించారు.

## క్లోరినేషన్ ప్రక్రియను పరిశీలించిన సిహెచ్‌వో



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చెవిటివారిప ల్లి గ్రామం లో సత్య సాయి వాటర్ ప్లాంట్ లో సోమవారం క్లోరినేషన్ ప్రక్రియను సి హెచ్ ఓ రామ చంద్రారెడ్డి పరిశీలిచారు. చెవిటి వారి పల్లి గ్రామంలో సత్యసాయి మంచి నీటి పథకం వాటర్ ప్లాంట్ నుంచి వచ్చే మంచినీటిలో క్లోరిన్ శాతము ఎంత ఉంది, అలాగే వాటర్ లో ఏవైనా బ్యాక్టీరియా ఉన్నదా? అనే ప్రక్రియను సిహెచ్ ఓ పరిశీలిం చారు. ప్లాంట్ నీటిలో ఎంత క్లోరిన్ శాతం ఉంది అనే దానిని క్లోరో స్కోప్ పరీక్షలునిర్వహించారు. ఆ ప్లాంట్ నీటిలో 1.00 పిపిఎం ఫ్లోరిన్ శాతం ఉన్నట్టు తెలింది అంటే ఈ ప్లాంట్ వాటర్ మంచి క్లోరిన్ శాతం కలిగిన మంచినీరుగా తేలింది. వాటర్ లో ఏవైనా బ్యాక్టీరియా ఉన్నదా అనే పరీక్షను వాటర్ టెస్టింగ్ ద్వారా ఎంఎల్ హెచ్పి శ్రావణి ద్వారా పరీక్ష చేయిం చారు. క్లోరినేషన్, వాటర్ టెస్టింగ్ కార్యక్రమంలో సిబ్బంది శ్రావణి, సూపర్వైజర్ రెడ్డమ్మ, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు రెడ్డి, ఆశా కార్యకర్త స్వర్ణ, సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

## టీటీడీలో గిరిజనులకు అవకాశం కల్పించాలి..

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానం సంబంధించిన పాలకమండలి చైర్మన్ తో పాటు సభ్యులను నియమించడం జరిగిందని, ఇందులో గిరిజనులకు అవకాశం లేద ని, గిరిజనులకు పాలక మండలిలో అవకాశం కల్పించాలని జీవి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాంప్రసాద్ నాయక్ ఓ ప్రకటన లో ప్రభుత్వాన్ని కోరారు. ఎస్టీల ఆరాధ్య దైవం హతిరం బాబా దేవాలయం కాపాడుకొని భాగ్యం సంస్కృతి సాంప్రదా యాలను మా కులాలు కాపాడే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని అందుకోసమే పాలకమండలిలో చోటు కల్పించాలని కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# అధికారులు పనిచేయకపోతే నా దృష్టికి తీసుకురండి

- జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్
- కార్యకర్తల సంక్షేమం గురించి పట్టించుకుందాం - టిడిపి జిల్లా అధ్యక్షుడు అంజినప్ప
- రెడ్ మార్క్ ఉన్న అధికారులకు పోస్టింగులు ఇస్తున్నారు - ఎంపీ పార్థసారథి....
- విఆర్‌లో ఉన్నవారికి పోస్టింగ్‌లు ఎందుకు ఇవ్వలేదు - రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత
- అర్హులైన రైతులకు విద్యుత్తు పరికరాలు ఇవ్వలేకపోతున్నాం -మాజీ మంత్రి పల్లె.....
- నకిలీ ధృవీకరణ పత్రాలతో పెన్షన్లు పొందుతున్నారు - చిలకం మధుసూదన్ రెడ్డి...
- రీ సర్వేలో అక్రమాలు నమోదు అయ్యాయి - టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నిమ్మలకిష్టప్ప



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల పరిధిలో అధికారులు పనిచేయకపోతే వారి వివరాలు తనకు ఇవ్వాలని జిల్లా ఇన్చార్జి మంత్రి అనగానిసత్త ప్రసాద్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకుల సంక్షేమం గురించి పట్టించుకుందామని శ్రీ సత్యసాయి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో జరిగిన ఎన్డిఏ నాయకుల సమావేశానికి జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగాని సత్య ప్రసాద్ తో పాటు జిల్లా మంత్రులు సత్య కుమార్ యాదవ్, సవిత, హిందూపురం ఎంపీ పార్థసారథి, కదిరి, పుట్టపర్తి, మడకశిర ఎమ్మెల్యేలు కందికుంట వెంకటప్రసాద్, పల్లె సింధూర, ఎమ్మెస్ రాజు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్, అబ్దుల్ , టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి అధ్యక్షుడు అంజనప్ప మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడచిన పార్టీ కోసం కష్టపడిన నాయకులను, కార్యకర్తలను గుర్తించడం లేదన్నారు. చిన్న చిన్న పంచాయతీలలో సచివాలయ ఉద్యోగులు అధికంగా ఉంటున్నారని, 1500 జనాభా గల పంచాయతీకి ఒక ఇంజనీర్ అవసరమా అని ప్రశ్నించారు. సచివాలయాలలో సిబ్బందిని కుదించి వారిని ఇతర శాఖలలో ఉపయోగించుకోవాలన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో అప్పటి నాయకులతో అంట కాగి, రెడ్ మార్క్ వేయించుకున్న సీఐ, ఎస్ఐలకు మంచి పోస్టింగులు ఇస్తున్నారని, చెన్నెకొత్తపల్లిలో గొడవ జరిగి ధర్నా చేస్తే తమపై కేసు నమోదు చేసిన పోలీస్ అధికారులకు మంచి పోస్టింగ్ లు ఇచ్చారని ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వం చివరి రోజులలో అప్పటి ఎమ్మెల్యేలు, వారి అనుచరు లు దొంగ పట్టాలు తయారు చేయించుకున్నారని, గతంలో కొందరు తహసిల్దారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారన్నారు. మండలాల పరిధిలో తెలుగుదేశంతో పాటు బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలకు చౌక ధాన్యపు డిపోలు, ఫీల్డ్ అసిస్టెంట్ లాంటి వాటిలో న్యాయం చేయాలని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పత్తి చంద్రశేఖర్ పేర్కొన్నారు. అర్హులైన రైతులకు విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్ లు ఇవ్వలేకపోతున్నామని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. గత ప్రభుత్వం నిర్వహించిన రీ సర్వేలో అక్రమాలు నమోదు అయ్యాయని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నిమ్మల కిష్టప్ప పేర్కొన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన సిమెంటు రహదారులు వైకాపా నాయకులకు దక్కుతున్నాయన్నారు. ఉపాధి హామీ పనులను మంజూరు చేసే ప్రక్రియ ఆయా మండలాల ఎంపీపీలు, సర్పంచ్ లకు కాకుండా ఎంపీడీవోకు అధికారం ఇవ్వాలని జనసేన పార్టీ నాయకుడు చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. చౌక ధాన్యపు డిపోల ద్వారా రేషన్ పంపిణీకి సంబంధించి గతంలో పనిచేసిన డీలర్లే నేటికీ వేలిముద్రలు వేస్తున్నారని, వాటిని మార్పు చేయాలని టిడిపి నాయకులు మంత్రి దృష్టికి తెచ్చారు. జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన నాయకులు అడిగిన ప్రశ్నలకు ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ సమాధానం ఇస్తూ అధికారులు పనిచేయకపోతే వారి వివరాలు తన దృష్టికి తీసుకురావాలని, వారితో నేను పని చేయిస్తానన్నారు. రెడ్ మార్క్‌లో ఉన్న అధికారుల పేర్లు తనకు ఇవ్వాలని సూచించారు. నకిలీ ధ్రువీకరణ పత్రాలతో పెన్షన్లు పొందుతున్న వారిపై పరిశీలన జరిపి అర్హులకు అందేలా చూస్తామన్నారు. మండల స్థాయిలో చౌక ధాన్యపు డిపోలతో పాటు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఇతరత్రా కమిటీలలో బిజెపి, జనసేన పార్టీ నాయకులకు అవకాశం కల్పిస్తామన్నారు. 150 రోజులలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలలోకి తీసుకెళ్లాలన్నారు. త్వరలో జిల్లాలోని నియోజకవర్గాల వారిగా మూడు పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి, ఎక్కడికక్కడ సమస్యలను పరిష్కరించుకుందామన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, గుడిబండ,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నెకొత్తపల్లి,

## నూతన భవన నిర్మాణాల కోసం రూ. 500 కోట్లు కేటాయించాం

**- జిల్లా తరలింపుపై ఎలాంటి చర్చలు జరగలేదు..**



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన జిల్లాల్లో కలెక్టర్, తహసిల్దార్, సబ్ రిజిస్టర్ కార్యాలయాల భవన నిర్మాణాల కోసం 500 కోట్లు కేటాయించడం జరిగిందని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన జిల్లాల్లో భవన నిర్మాణాలను త్వరలో ప్రారంభిస్తామన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం తరలింపుపై ఎలాంటి చర్చలు జరగడంలేదని, ఎన్నికలకు ముందు హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ తరలింపు వ్యాఖ్యలు చేశారని ఆ తర్వాత ఎలాంటి ప్రస్తావన తీసుకురాలేదన్నారు. నా నియోజకవర్గ అభివృద్ధి ఎలా జరగాలని కోరుకుంటానో సత్య సాయి జిల్లా కూడా అభివృద్ధి చెందాలని ఇన్చార్జి మంత్రిగా తాను కోరుకుంటానని, అందులో భాగంగా ప్రతినెల జిల్లా కేంద్రంలో సమీక్ష నిర్వహిస్తానన్నారు. 2014 నుంచి 19 వరకు రాష్ట్రంలో శాంతిభద్రతలను ఎలా కాపాడేమో, రౌడీయిజం అణచివేతకు కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని, 150 రోజులలో 150 కార్యక్రమాలు చేపట్టేమన్నారు. రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లను నిర్మించాలనే లక్ష్యంతో 800 కోట్లకు పైగా నిధులను విడుదల చేయడం జరిగిందని, ఐదు నెలల కాలంలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 4500 కోట్లతో గ్రామాలలో 30 వేల పనులను చేపట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో పనిచేసిన అధికారులు ప్రస్తుతం పనులు చేయడంలో కాస్త నిర్లక్ష్యంగా ఉన్నారని, రాబోవు రోజులలో అన్ని శాఖల అధికారులతో పనులు చేయిస్తామన్నారు.

## హోం మంత్రికి ఘన స్వాగతం

**- ఎమ్మెల్యే దగ్గుపాటికి హోం మంత్రి అనిత ఆత్మీయ పలకరింపు**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఏపీ హోం శాఖ మంత్రి వంగలపూడి అనితకు అనంతపురం నగరంలో ఘన స్వాగతం లభించింది. డీఎస్పీల పాసింగ్ అవుట్ పెరేడ్ కార్యక్రమంలో భాగంగా అనంతపురం కు వచ్చిన ఆమెకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఘన స్వాగతం పలికారు. హోటల్ అలెగ్జాం డర్ వద్ద ఆమెకు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే దగ్గుపాటిని హోం మంత్రి ఆత్మీయంగా పలకరించారు. అనంతరం హోటల్లో హోం మంత్రితో ఎమ్మెల్యే దగ్గుపాటి సమావేశమయ్యారు. అనంతపురం నగరంలో శాంతిభద్రతలతో పాటు పలు అంశాలపై ఇరువురు నేతలు చర్చించుకున్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావడంతో అలెగ్జాండర్ హోటల్ వద్ద సందడి వాతావరణం నెలకొంది.

## ప్రజా ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించండి

**- జిల్లా ఎస్పీ పి.జగదీష్**

**- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 100 పిటీషన్లు**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చిన పిటీషనర్లకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈరోజు " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" ( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రస్సల్ సిస్టం ) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. జిల్లా నలమూలల నుండి విచ్చేసిన ప్రజలతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, పాల్గొన్నారు.



# పూడిపోయిన కాలువలకు మళ్లీ జీవం కల్పిస్తాం





-టీడీపీ కార్యకర్త అంటే గర్వంగా కాలర్ ఎగుం వేస్తారు..
అందులో నేను ఒకరిని
-ప్రజలకు కష్టం వస్తే ముందుగా కనిపించేది పచ్చ కండువానే
-పోతుకుంట చెరువు వద్ద గంగపూజ,
పార్టీ సభ్యత్వం లో పరిటాల శ్రీరామ్

**ధర్మవరం మేజర్ న్యూస్:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త అని చెప్పుకుని గర్వంగా కాలర్ ఎగురవేసే వారు చాలా మంది ఉన్నారని.. అలాంటి వారిలో నేను కూడా ఒక్కడినని ధర్మవరం నియోజకవర్గం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం మండలం పోతుకుంట గ్రామంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా పార్టీ నాయకులతో కలసి వాల్మీకి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని విధంగా సభ్యత్వ నమోదులో టీడీపీ ముందుందన్నారు. ఇక్కడ పార్టీ కోసం ప్రాణాలు పణంగా పెట్టి చేసే క్యాడర్ కూడా తెలుగుదేశం పార్టీకి మాత్రమే ఉందన్నారు. ఇలాంటి పార్టీ కోసం పని చేస్తున్న వారికి అండగా ఉండేందుకు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇన్సూరెన్స్ తీసుకొచ్చారన్నారు. గతంలో 2లక్షలు ఉన్న ఇన్సూరెన్స్ మొత్తం ఇప్పుడు 5లక్షలకు పెంచారన్నారు. అలాగే ఎవరైనా మరణిస్తే మట్టి ఖర్చులకు 10వేల రూపాయలు ఇస్తారన్నారు. ఇక్కడ ఇన్సూరెన్స్ ఇతర వాటిని ఎవరూ చూడటం లేదని.. ప్రజలకు అండగా నిలిచే పార్టీలో ఉండటమే గర్వంగా భావిస్తున్నారన్నారు. ప్రజలకు ఏదైనా కష్టం వస్తే.. ముందుగా కనిపించేది పచ్చ కండువానేనన్నారు. గతంలో ఉన్న సభ్యత్వం కంటే ఇప్పుడు ఇంకా ఎక్కువగా చేయాలని శ్రీరామ్ సూచించారు. ప్రతి నాయకుడు, కార్యకర్త ఈ విషయంలో చొరవ తీసుకోవాలన్నారు.

### పూడిపోయిన కాల్వలకు మళ్లీ జీవం పోస్తాం...

ధర్మవరంలో నియోజకవర్గంలో పూడిపోయిన కాల్వలకు మళ్లీ జీవం పోస్తామని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. సోమవారం సాయంత్రం జనసేన నేత చిలకం మధుసూదన్ రెడ్డితో కలసి ఆయన మరవ పారుతున్న పోతుకుంట చెరువు వద్ద గంగ పూజ నిర్వహించారు. గంగపూజ అనంతరం శ్రీరామ్ మాట్లాడుతూ హంద్రీనీవా కాలువ ద్వారా రేగాటిపల్లి, పోతుకుంట, గొట్లూరు చెరువులకు నీరందిస్తున్నట్టు వివరించారు. అయితే భారీ వర్షాలు వచ్చిన సమయంలో వర్షపు నీటితో చెరువులు నిండే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ఇక్కడ ఒక చెరువుకు మరో చెరువుకు మధ్య ఉన్న కాల్వలు పూడిపోయాయని.. వీటిన్నింటికి మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇలా రాప్తాడు నియోజకవర్గంలో చేయడం వలన చెరువులు నిండిన తర్వాత వాటితో మరికొన్ని చెరువులకు నీరు చేరుతోందన్నారు. దీని వలన భూగర్భజలాలు కూడా పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కమతం కాటమయ్య, మాజీ జెడ్పిటిసి మేకల రామాంజనేయులు, మహేష్ చౌదరి, పోతుకుంట లక్ష్మన్న, గొట్లూర్ శీన, విజయ సారథి చౌదరి, పోతుకుంట రవి, రమేష్, బీబీ తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా కాలువ పనులు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని, చెరువు కట్ట కింద పైపులైను పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మంత్రి సవిత ఆదేశాలతో సోమవారం అధికారులు, నాయకులు దగ్గరుండి ఈ పనులు చేయిస్తున్నారు. చెరువు కట్ట కింద ఉన్న భుములకు నీరు అందేలా చేసి, ప్రతి రైతు పంట పండించుకునేందుకు, పంట పొలాలకు నీరు అందించడానికి పైపులైనులు త్వరతగతిన సిద్ధమౌతున్నాయి. చెరువు కట్ట కింద, హంద్రీ-నీవా కాలువ కట్ట సమీపంలో ఐదు కాలువలకు గాను, 30 పైపులు ఎర్పాటు చేస్తున్నామని, రైతు సంతోషంగ ఉంటే, సమస్త లోకం సుబిక్షంగ ఉంటుందని, మంత్రి సవిత ఆదేశాలతో ఈ పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నామని హిందుపురం పార్లమెంటు తేదేపా కార్యదర్శి నీరుగంటి చంద్ర,పట్టణ అద్యక్షుడు వడ్డి సూరి తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, తేదెపా నాయకులు పాల్గొన్నారు.

## ఇంచార్జ్ మంత్రికి
# ఘన స్వాగతం పలికిన టిడిపి నాయకులు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పెనుగొండ నియోజకవర్గం గోరంట్ల మండలం పాలసముద్రం క్రాస్ వద్ద సత్యసాయి జిల్లా ఇంచార్జ్ మరియు రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కి పాలసముద్రం క్రాస్ నందు టిడిపి నాయకులు బి.ఏ. మనోహర్ క్లస్టర్ ఇన్చార్జి, కె.మూర్తి, జయచంద్ర రెడ్డి, గంగాధర్, దిల్లు, పద్రోళ్ళ ఆదినారాయణ, కె అంజి, బెల్లాల చెరువు అంజి, వెంకట రమణ, పరామేష్ నాయక్, అక్లా నాయక్, కాటేపల్లి అంజి, వెంకటేష్, శంకర్, ఉదయ్, మల్లి, ఇళ్ళూరు నరసింహా, తిప్పన్న, గంగరాజు ఘనంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి సమయంలో తరగతుల నిర్వహణ సరికాదు



-అదనపు తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి
-ప్రగతిశీల విద్యార్థి సంఘం(పిఎస్‌యు) ధర్మవరం పట్టణ అధ్యక్షులు నందకిషోర్

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** అదనపు తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వరి దేవి కువినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు నందకిషోర్ మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం వారు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా రాత్రి 7:30గంటల అయినప్పటికీ తరగతులు నిర్వహిస్తున్నారు అని విద్యార్థికి రెస్టు లేకుండా చేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఈ విధంగా తరగతులు నిర్వహించడం వలన ఉదయం నుండి సాయంకాలం వరకు ఏకతాటిగా తరగతులు విద్యార్థులు చదువుకోవడం వలన మానసి కంగా, శారీరకంగా ఇబ్బందులు పడే పరిస్థితి ఉందన్నారు. ఈ విధంగా ఇబ్బందిపడి గతంలో అనేకమంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలో జిల్లాలో చోటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ విధంగా ప్రైవేట్ పాఠశాల వారు వారి పాఠశాల వారి లబ్ధి, మార్కులు ర్యాంకులు రావాలన్న తలంపుతో యాజమాన్యం, విద్యార్థులను ఈ విధంగా సమయం పాటించకుండా రాత్రి సమయా ల్లో తరగతులు నిర్వహించడం వలన విద్యార్థులకు అనేక ఆరోగ్య సమస్యలు మానసిక సమస్యలు ఎదురయ్యే పరిస్థితి ఉంది అని తెలిపారు.అందువలన ఇలాంటి అదనపు తరగతులు నిర్వహి స్తున్న ప్రైవేట్ పాఠశాల వారిపై చర్యలు తీసుకోవాలని తాము డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. లేని పక్షంలో ఆ పాఠశాల దగ్గర పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో ప్రగతిశీల విద్యార్థి సంఘం నాయకులు నాగ సాయి, నాని, కార్తీక్, శ్రీశాంత్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టంలోని ప్రమాణాలకు
# అనుగుణంగా స్కాన్ సెంటర్లు నడపాలి

- ఆర్డీవో మహేష్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలో అన్ని స్కాన్ సెంటర్లు తప్పనిసరిగా చట్టంలోని ప్రమాణాలకు అనుగుణంగా ఉండేటట్లు నడుపుకోవాలని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో డివిజన్ స్థాయిలో బిసి అండ్ పి ఎన్ డి వై అడ్వైజరీ కమిటీ సమావేశమును నిర్వహించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ పట్టణంలోని స్కాన్ సెంటర్లు ఎట్టి పరిస్థితుల్లో కూడా లింగ నిర్ధారణ చేయరాదని వారు హెచ్చరించడం జరిగింది అని తెలిపారు. స్కాన్ సెంటర్లను క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఇందులో వైద్య ఆరోగ్య, మహిళా శిశు సంక్షేమ, పోలీసు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొనాలని తెలిపారు. అనుమానిత సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించాలని తెలిపారు. చట్టంపై ప్రజల్లో, స్థానిక సంస్థలు, విద్యార్థులు మొదలగు వారిని పూర్తిగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ సెల్వియా సల్మాన్, జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ బాబా ఫక్రుద్దీన్, గైనకాలజిస్ట్ డాక్టర్ మాధవి, చిన్న పిల్లల డాక్టర్ వెంకటేశ్వర్లు డిబిసి ఆఫీసర్ డాక్టర్ అనురాధ వైద్యాధికారి డాక్టర్ సురేష్ నాయక్ 2 టౌన్ సిఐ రెడ్డప్ప రెడ్ క్రాస్ సొసైటీ సత్య నిర్ధారన్, రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహ, హెల్త్ ఎడ్యుకేటర్ సుశీలమ్మ, స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు పెట్టుబడి
# సాయం అమలు చేయాలి

- రైతు సంఘం నాయకులు డిమాండ్



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు పెట్టుబడిసాయం కింద రూ.20 వేలు అందజేసి రైతులును ఆదుకుంటామని హామి ఇచ్చి అధికారంలోకి వచ్చిన అనంతరం పెట్టుబడి సాయం అమలు చేయలేదని, వెంటనే పెట్టుబడి సాయం రైతులకు అందజేయాలని సిపిఐ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేసారు. ఈ మేరకు సోమవారం లేపాక్షి పంచాయితీ కార్యదర్శి రమేష్ వినతి పత్రంను అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఖరీఫ్ సీజనల్లో కరువు పరిస్థితి నెలకొందని దీంతో రైతులు చాలా నష్టపొయారని తెలిపారు. అయితే రైతులకు పెట్టుబడి సాయం కింద రూ. 20 వేలు అందించాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరెడ్డి. రైతు సంఘం నాయకులు లక్ష్మినారాయణ, జయచంద్రారెడ్డి, వెంకటేశులు, శ్రీరామప్ప, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలను వెయ్యికి పెంచి ఖాళీలను భర్తీ చేయాలి

## – కలెక్టరేట్ ఎదుట ఏఐవైఎఫ్, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో అభ్యర్థుల ధర్నా

**అనంతపురము మేజర్ న్యూస్:** ఉమ్మడి అనంతపురము జిల్లాలో డీఎస్సీ, ఎస్జీటీ పోస్టులను 180 నుంచి 1000కు పెంచి నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేయాలని ఏఐవైఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతి, యువకులు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. తొలుత వారు అనంతపురం ఆర్ట్స్ కాలేజ్ నుండి కలెక్టరేట్ వద్ద ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జి.సంతోష్ కుమార్,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నూరుళ్ళ డి ఎస్ సి అభ్యర్థులు మాట్లాడుతూ అనంతపురం జిల్లా నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులు గడిచిన 5 సంవత్సరముల పాలనలో ఒక్క ఉపాధ్యాయ పోస్టును కూడా ఇవ్వకుండా కాలయాపన చేయడంతో ఎన్నికల్లో ఓటమి చెందారన్నారు. తరువాత అధికారంలోకి వచ్చిన ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో ఇప్పటికే టెట్ ఎగ్జామ్ నిర్వహించారన్నారు. డీఎస్సీ కోసం విధివిధానాలు రూపొందిస్తున్నా రని, కానీ రాష్ట్రంలోనే అతి పెద్ద, కరువు జిల్లా అయిన అనంతపురం జిల్లాలో కేవలం 182 ఎస్జీటీ పోస్టులు మాత్రమే ఉన్నాయని, వాటిని మాత్రమే భర్తీ చేసున్నట్లు ప్రకటించడం దారుణమన్నారు. జిల్లాలో దాదాపు 30,000 మంది అభ్యర్థులు ఎస్జీటీ పోస్టులకు , అభ్యర్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జిల్లాకు కనీసం 1000 ఎస్జీటీ పోస్టులు కేటాయించాలని, జిల్లాకు ఒక పరీక్షను నిర్వహించాలన్నారు. జిఓ 117 రద్దు చేసి



మరిన్ని ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయాలని ,ఏకోపాధ్యాయ పాఠశాలలో ద్వితీయ ఉపాధ్యాయుని నియామకం చేపట్టాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రభుత్వాన్ని తక్షణ న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్సీ అభ్యర్థులు సంతోష్ కుమార్ ,ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు మోహన్ ,శ్రీనివాస్, డివైఎఫ్ఐ బాలు, విజయ్, డి ఎస్సి అభ్యర్థులు మూజీబ్, రాము, విష్ణువర్ధన్ ,శ్రీధర్ ,రమేష్ చౌదరి ,మనోహర్ ,అనిత ,రమ్య, 700 వందల డీఎస్ సి అభ్యర్థులు పాల్గొన్నారు.

# శింగనమల మండలంను కరువు మండలంగా ప్రకటించండి : రైతుసంఘం డిమాండ్

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలంను కరువు మండలంగా వెంటనే ప్రకటించాలని సిపిఎం రైతుసంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తరిమెల నాగరాజు,శింగనమల మండల అధ్యక్ష, కార్యదర్శులు చిన్నమట్లకొంది శ్రీనివాసులు యాదవ్ , ఇరువెందుల కొండారెడ్డి ఆధ్వర్యంలో శింగనమల తహశీల్దార్ సాకే బ్రహ్మయ్యకు రైతుసమస్యలపై పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రంను అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ లో అతివృష్టి, అనావృష్టితో రైతులు సాగు చేసిన పంటలు పూర్తిగా నష్టపోయారని తెలియజేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో అనంతపురం జిల్లాలోని 31 మండలాలలో కేవలం 7 మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించి చేతులు దులుపుకుందని విమర్శించారు. వెంటనే మిగిలిన 24 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం, వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పథకం ద్వారా అదనపు పని దినాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్లో సకాలంలో వర్షాలు రాకపోవడంతో జిల్లాలోని 3 లక్షల ఎకరాలు పంటలు సాగు చేయక బీడుగా మారాయన్నారు. సాగు చేసిన పంటలు వేరుశనగ, పత్తి, కంది, ఆముదం ఇతర పంటలు జూలై,సెప్టెంబర్ లో వర్షాలు రాకపోవడంతో పూర్తిగా దెబ్బ తిన్నాయని అన్నారు. పంటలకు కీలకమైన జులైలో 62 శాతం, సెప్టెంబర్ లో 56 శాతం లోటు వర్షపాతం నమోదు కావడంతో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తిలో చెట్టుకు 80 నుంచి



90 కాయలు ఉండాల్సి ఉండగా కేవలం 20 నుంచి 30 కాయలు ఉండడంతో దిగుబడి తగ్గిందని అన్నారు.ప్రభుత్వం జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలన్నారు.మొత్తం ఖరీఫ్ సగటు వర్షపాతం ఆధారంగా కరువు మండలాలు ప్రకటించడం సరైన విధానం కాదని విమర్శించారు.ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితా సవరించి మిగతా 24 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి, పంట నష్టపరిహారం వెంటనే విడుదల చేసి జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ ద్వారా అదనపు పని దినాలు కల్పించి 600 రూపాయలు వేతనం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు శ్రీనివాసులు, కొండారెడ్డి, బాలరాజు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# 22న అయ్యప్పస్వామి భక్తి గీతం ఆవిష్కరణ

**ఓబుళదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొత్త పల్లి బండిపై వెలసిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో ఈనెల 22 వతేది స్వామి వారి భక్తి గీతంను విడుదల చేస్తున్నట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు పేర్కొన్నారు. సోమవారం తహశీల్దార్ అనంతాచారి, ఏడీసీసీ బ్యాంక్ మేనేజర్ వెంకటాచలం,సొసైటీ మాజీ అధ్యక్షుడు పిట్టా ప్రభాకర్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు టైలర్ నిజాం పాల్గొని కదిరికి చెందిన జోగి శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కోడూరు శ్రీకాంత్ సమక్షంలో శ్రీ స్వామి వారి పాటకు సంబంధించిన పోస్టర్లు విడుదల చేశారన్నారు. ఈసందర్భంగా ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు మాట్లాడుతూ తమిళనాడుకు చెందిన అయ్యప్ప భక్తుడు లవ్లీ లక్ష్మణ్ 2022 లో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో మాలధారణ దీక్షలు చేపట్టి శబరిమల అయ్యప్ప స్వామి దర్శనం చేసుకున్న అనతి కాలంలోనే తమిళ పరిశ్రమలో రచయిత గా అవకాశం వచ్చిందని, పలు గేయ రచనలు చేశారని, శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారిపై భక్తితో స్వయంగా రచించిన పాట ను తొలిసారిగా తెలుగు లో పాడిన ఓడి చెరువు



అడవిలో అందగాడు అనే పాటను నవంబర్ 22వ తేదీ స్వామివారి సన్నిధిలో విడుదల చేయనున్నట్లు తెలిపారు. తమిళ రచయిత అయ్యప్ప భక్తుడు తెలుగులో పాడిన పాట విడుదల కార్యక్రమంలో మండలంలోని భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమ్మ ప్రశాంతి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు నాగేష్, రిటైర్డ్ ట్రాన్స్ కో శంకర, బయ్యప్పరెడ్డి, అర్చకులు సురేష్ శర్మ, ఆలయ సేవకులు ట్రాన్స్ కో రవి, ఆటో శీను,సీసీ కెమెరా శంకర్, బ్యాంక్ శీను, సుదర్శన్ రెడ్డి, మధు,భాస్కర్ రెడ్డి,పెంచలయ్య, సౌదీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వృద్ధుడు మృతి

## – ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఘటన



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గుర్తు తెలియని వృద్ధుడు సోమవారం సాయంత్రం మృతి చెందాడు. 50 ఏళ్ల నుంచి 60 ఏళ్లలోపు వయస్సు ఉన్న వృద్ధుడు అపస్మారక స్థితిలో పడి ఉండటానికి గమనించిన స్థానికులు విషయాన్ని ఆసుపత్రి వర్గాలకు తెలియజేశారు. దీంతో గమనించిన వైద్యులు పరీక్షలు నిర్వహించే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని మార్చురీ గదిలో భద్రపరిచినట్లు వారు వెల్లడించారు. మృతదేహానికి సంబంధించి తగిన ఆధారాలతో వస్తే కుటుంబ సభ్యులు సంబంధీకులకు మృతదేహాన్ని అప్పగించడం జరుగుతుందని తెలిపారు. సంఘటనకు సంబంధించి టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# అన్యాక్రాంతమైన భూములను స్వాధీనం చేసుకోవాలి

## – ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డిఆర్వోకు కొనకొండ్ల రాజేష్ విజ్ఞప్తి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : కూడేరు మండలం సర్వేయర్‌గా విధులు నిర్వహించిన రహబాష తన కుటుంబ సభ్యుల పేరు మీదుగా 15 ఎకరాల ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం చేసి పట్టా చేయించుకున్నారని, ఆ భూమిని ఆన్‌లైన్‌లో తొలగించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో బీజేపీ ఉరవకొండ ఇన్‌చార్జ్ కొనకొండ్ల రాజేష్ విజ్ఞప్తి చేశారు. రహబాష అన్యాక్రాంతం చేసిన భూములపై గతంలో విచారణ అధికారి నిష్పక్షతపాంగా విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చారన్నారు. సర్వే అండ్ ల్యాండ్ రికార్డుల కమిషనర్ సిద్దార్థ జైను సర్వేయర్ రహబాష చేసిన తప్పులను గుర్తించి, వెంటనే అతన్ని నిర్బంధ పదవి విరమణ చేయడంతో పాటు ఇతనికి రావాల్సిన బెనిఫిట్ , ఫించన్‌లో 1/3 కోత విధించడం జరిగిందని ఆయన తెలిపారు. సర్వేయర్ రహబాష అక్రమాలకు అన్యాయలకు హద్దులు లేకుండా పోయిందని, ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి సర్వేయర్ రహబాష అన్యాక్రాంతం చేసిన ప్రభుత్వ భూముల ను వెబ్ ల్యాండ్ రికార్డులో తొలగించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరారు.

# జూదరులు అరెస్ట్..





అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురము నగర శివార్లలో, కక్కలపల్లి గ్రామ క్రాస్ సమీపములో నున్న N.R ఫంక్షన్ హాల్ నందు 04.11.2024న రాత్రి సమయములో ఒక బర్త్ డే వేడుకలకు హాజరైన కొంతమంది వ్యక్తులు, బర్త్ డే వేడుకల అనంతరం, అక్కడే ఒక గదిలో కూర్చొని పేకాట జూదం ఆడుతుండగా, ఇన్ ఫార్మర్ ద్వారా ఇన్స్పెక్టర్, సాయినాథ్ వారికి రాబడిన సమాచారం మేరకు, ఇన్స్పెక్టర్ రాంప్రసాద్, తన సిబ్బంది కలిసి సర్చ్ ప్రొసీడింగ్స్ తో పాటు అక్కడికి వెళ్ళి, పేకాట ఆడుతున్న 11 మందిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి 1,36,930/- నగదు, పేకముక్కలను స్వాదీనపరుచుకొని, వారిని అనంతపురము నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్ కి తరలించి వారిపైన కేసు నమోదు పరిచి, స్వాదీనము చేసుకొన్న నగదును, ముద్దాయిలను చార్జ్ షీట్ తో పాటుగా కోర్టుకి హాజరు పరుస్తున్నట్లు, అనంతపురము నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్ పరిదిలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారి సమాచారం అందజేస్తే, వారిపై రైడ్ చేసి తగు చర్యలు తీసుకొని, సమాచార ఇచ్చిన వారికి తగిన పారితోషికం అందజేస్తామని ఇన్స్పెక్టర్ వారు ఒక ప్రకటనలో తెలిపినారు.

# ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాట ఫలితంగా సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణను అనుకూలంగా ఆయా రాష్ట్రాల పరిధిలో చేసుకోవచ్చునని తీర్పునిచ్చిందని, వెంటనే రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని రాష్ట్ర హెూంశాఖ మంత్రి అనితకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటి చైర్మన్ బీసీఆర్ దాస్ సోమవారం నగరంలో విజ్ఞప్తి చేశారు. ఎస్సీ వర్గీకరణతోకు మాదిగ విద్యార్థులకు, యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, ఎస్సీ వర్గీకరణ తరువాతనే రాష్ట్రంలో డిఎస్సీ,పోలీసుల నోటిఫికేషన్, ప్రభుత్వ, బ్యాక్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆయన మంత్రిని కోరారు.

# కనేకల్లు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి : సిపిఐ

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా అతికరువు జిల్లా ఈ జిల్లాలో 31 మండలాలు ఉన్నాయి అన్ని మండలాలు కరువు మండలాలుగా ప్రకటించాలని సిపిఐ మండల కార్యదర్శి ఎం గౌస్ పీర్ మరియు రైతు సంఘం జిల్లా సహయ కార్యదర్శి ముల్లా శర్మాస్ వలి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కి వినతి పత్రం సమర్పించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు గంటసేపు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ మండల కార్యదర్శి గౌస్ పీరు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ముల్లా శర్మాస్ వలి మాట్లాడుతూ మన రాష్ట్రంలో కురిసినవర్షాల వల్ల మండలాల వ్యాప్తంగా రైతులు పొలాలు సాగు చేసుకుని పంటలు పెట్టుకున్నారు. పెట్టిన పంటలు కంది జొన్న మొక్కజొన్న మిరప టమేటా పత్తి సద్ద పంట అనేకమైన పంటలు సాగు చేయడానికి అప్పు తెచ్చుకొని పంటలు కు పెట్టుబడిగా పెట్టారు పంట చేతికి వచ్చే సమయంలో పెద్ద వర్షాలు గాలిరావడంతో పంటలు నీట మునిగి నేలకు వాడడంతో పెట్టుడు పెట్టిన రైతు నష్టపోయి ఉంటే మన రాష్ట్రంలో ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అనంతపురం జిల్లాలో కేవలం 7మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం ఇది చాలా బాధాకరం అన్నారు. ప్రభుత్వ అధికారి బృందాలని పంపించి మిగిలిన 24 మండలాలను ఏ మోతాదులో నష్టపోయారో ఎంత నష్ట వాటెలిందో క్షుణ్ణంగా పరిశీలించి నివేదిక తయారు చేసి జిల్లా అధికారి అయినంటే కలెక్టర్ కి పరిశీలించిన నివేదిక సమర్పించాలని ఆ సమాచారాన్ని కలెక్టర్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లాలని నష్టపోయిన ప్రతి రైతు కుటుంబానికి కరువు సాయం కింద నష్టపరిహారం కింద రైతులు ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. మన రాష్ట్ర పార్టీసిపిఐ మరియు ఏపీ రైతు సంఘం రాష్ట్ర ముఖ్యమంత్రి కి మన అనంతపురం జిల్లాలో 31 మండలాలు కరువు



మండలాలుగా ప్రకటించాలని పిలుపు ఇవ్వడం తో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం నందు స్థానిక సిపిఐ మరియు ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టమన్నారు. 31 మండలాలు కూడా కరువు మండలాలుగా ప్రకటించాలి అలా కానీ ఎడల అన్ని వామపక్షాలు పార్టీలోని కలుపుకొని కార్మిక సంఘాలను తీసుకొని ఒక్కతాటిపై ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని నిరసనలు చేస్తామని రైతులకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎం గౌస్ పీర్, ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ముల్లా సర్మాస్వలి, కనేకల్ మండల సహాయ కార్యదర్శి ఎస్ బషీర్ అహ్మద్, ఏపీ రైతు సంఘం మండల అధ్యక్షుడు ఎస్ హెచ్ షఫీ, ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి జె దాదా పీర్, కనేకల్ పట్టణ సహ కారదర్శి అనిమేష్, మాల్యం శాఖ కార్యదర్శి పి చంద్ర, హుస్సేన్, సిపి పార్టీ కార్యకర్తలు ఆసిఫ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## కూడేరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించండి

### సిపిఐ ఉరవకొండ తాలూకా కార్యదర్శి జె మల్లికార్జున

డిప్యూటీ తహశీల్దార్ సూర్యప్రతాప్ యాదవ్ కు వినతి పత్రం అందజేసిన కూడేరు మండల సిపిఐ నాయకులు

**కూడేరు, మెజర్ న్యూస్ :** కూడేరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించ0డి అని కూడేరు మండల సిపిఐ నాయకులు సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ సూర్యప్రతాప్ యాదవ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉరవకొండ తాలూకా సిపిఐ కార్యదర్శి జై మల్లికార్జున మాట్లాడుతూ దేశంలోనే అత్యంత తక్కువ వర్షపాతం నమోదయ్యే అనంతపురం జిల్లాలో కూడేరు మండలం ఒకటి అని, ఈ మండలాన్ని కరువు మండల జాబితాలో చేర్చుకపోవడం బాధాకరమని తెలిపారు. రైతులకు అదును తప్పి వర్షాలు పడడంతో, పంటలు దిగుబడి రాక రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, రైతులను ఆదుకోవాలని వారు తీసుకున్న బ్యాంకు రుణాలను రీ షెడ్యూల్ చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ తాలూకా సిపిఐ కార్యదర్శి జై మల్లికార్జున, మండల కార్యదర్శి నారాయణమ్మ, సహాయ కార్యదర్శులు నబి రసూల్, నారాయణప్ప, వ్యవసాయ సంఘం అధ్యక్షుడు ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు మల్ రాయుడు, మండల కార్యదర్శి శ్రీరాములు, సిపిఐ సీనియర్ నాయకులు రమణ, తదితరులు పాల్గొన్నారు



## నృత్య కళాకారిణి చంద్రబాబును చతుర్వేదికి ఘన సన్మానం

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య జిల్లా హిందూపురం పట్టణానికి చెందిన నృత్య కళాకారిణి చంద్రబాబు చతుర్వేదిని హిందూపురం కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షులు పి.శివ కుమార్ అధ్యక్షతన కమిటీ సభ్యులు ఆమెను ఘనంగా సన్మానించారు. కూచిపూడి భరతనాట్యం నృత్య నందు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిన చతుర్వేదినీ గుర్తించి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, మానవ హక్కుల పరిరక్షణ సంస్థ చైర్మన్, చెరుకూరు గంగయ్య, కళాకారుల ఐక్యవేదిక గౌరవ అధ్యక్షులు బి. అంజప్ప ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై ప్రసంగించారు. అతి చిన్న వయసులోనే చతుర్వేది ఇంతటి ప్రతిభ కనబరిచి జిల్లా రాష్ట్ర దేశవ్యాప్తంగా నృత్య ప్రదేశాలు నిర్వహించి ప్రత్యేక గుర్తింపుతో పాటు ఎన్నో అవార్డులు తీసుకోవడం హిందూపురంకు గర్వకారణం అని పేర్కొన్నారు. ఐదో తరగతి చదువుతున్నప్పటి నుంచి నృత్యంపైన ఆసక్తితో చదువుతోపాటు నృత్యాన్ని ప్రాక్టీస్ చేసుకుంటూ ఎన్నో ప్రదర్శనలు ఇవ్వడం జరిగింది. కళాకారుల ఐక్యవేదిక ఎన్నో వేదికలను ఏర్పాటు చేసి ఆమెకు ప్రోత్సహించి ఇవ్వడం జరిగిందన్నారు. ఆ తర్వాత అభిజ్ఞ నృత్యాలయ ఇన్స్టిట్యూట్ ను ఏర్పాటు చేసుకొని ఎంతోమంది చిన్నారులకు కూచిపూడి భరతనాట్యం నేర్పిస్తూ గురువుగా ఎన్నో అవార్డులు పొందడం జరిగింది. ఇటీవల అభిజ్ఞా నృత్యాలయం ఆధ్వర్యంలో కర్ణాటక అచీవ్మెంట్ బుక్ ఆఫ్ రికార్డ్ ఉడిపి శ్రీకృష్ణ దేవస్థానము నందు నిరవధికంగా 14 గంటల సేపు 100మంది విద్యార్థులతో శ్రీకృష్ణునికి నృత్య నీరాజనం చేసి కర్ణాటక బుక్ ఆఫ్ రికార్డ్ ను నెలకొల్పారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు మొదలగు ప్రాంతాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. భరతనాట్యం కూచిపూడి మోహిని హట్టం మొదలగు వాటిలో ప్రతిభ కనబరిచారు. అభిజ్ఞా నృత్యాలయం గురువు చంద్రభాను చతుర్వేది ఆలయ మఠాధిపతి శ్రీశ్రీ సుగేంద్ర తీర్థ స్వామీజీ, కర్ణాటక బుక్ ఆఫ్ రికార్డ్ చీఫ్ కోఆర్డినేటర్ అశ్విని, ప్రముఖ నృత్య గురువు చిన్న జీయర్ స్వామి ఆశ్రమ నాత్యాచార్యులు ఘంటసాల పవన్ కుమార్, శ్రీ శ్రీ అశ్వత నారాయణ స్వామీ జీ చేతుల మీదుగా కర్ణాటక బుక్ ఆఫ్ రికార్డును చంద్ర భాను చతుర్వేది అందుకున్నారు. హిందూపురం పట్టణానికి చెందిన అభిజ్ఞాన నృత్యాలయం విద్యార్థులు రోహానిక, నీహస్వి, అతిథి అందుకున్నారు. ఈ సందర్భంగా కళాకారుల ఐక్యవేదిక కమిటీ చతుర్వేదిని ఘనంగా సన్మానించి కొనియాడారు. ఈ కార్యక్రమానికి విశ్రాంతి ఏఎస్ఐ నారాయణ, ఏఎస్ఐ మల్లేష్, వైస్ ప్రెసిడెంట్ కేకే శ్రీధర్, ప్రధాన కార్యదర్శి మిట్టీ చలపతి, కోశాధికారి దాసప్ప, సభ్యులు ఎర్రప్ప, రామలక్ష్మి విజయలక్ష్మి, రమా సుజల, సంపూర్ణ, గంగాధర్, లావణ్య, గౌరీదేవి కళాకారులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా సాగు, తాగునీటి అవసరాలకు...

## బడ్జెట్లో అవసరమైన నిధులు కేటాయించాలి

- సిపిఎం డిమాండ్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** తెదేపా నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఈ నెల 11న ప్రవేశపెట్టనున్న వార్షిక బడ్జెట్లో అనంత జిల్లా సాగు, తాగునీటి అవసరాలకు అనుగుణంగా అవసరమైన నిధులు కేటాయించాలని సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి రంగారెడ్డి, మండల కార్యదర్శి మధుసూదన్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయం పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. తుంగభద్ర ఎగువ కాలువ ఆధునీకరణ పనులను పూర్తి చేసేందుకు నిధులు కేటాయించి జిల్లా ప్రజల సాగు, తాగునీటి అవసరాలను తీర్చాలని కోరారు. హెచ్ ఎల్ సి నుంచి 32 టీఎంసీల నీటిని వాడుకునే విధంగా ఆధునీకరణ పనులు చేపట్టాలని తెలిపారు. చివరి ఆయుకట్టు కు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీల పనులను పూర్తి చేసి, 6000 క్యూసెక్కుల నీటి ప్రవాహానికి అనుగుణంగా కాలువ వెడల్పు పనులు తక్షణమే చేపట్టాలని చెప్పారు. మూడు జిల్లాలకు సాగు, తాగునీరు అందే విధంగా బడ్జెట్లో నిధులు కేటాయించాలన్నారు. హంద్రీనీవా నీటితో అందుబాటులో ఉన్న అన్ని రకాల చెరువులు, కుంటలను నింపి భూగర్భ జలాలు పెంచేందుకు తమ వంతు కృషి చేయాలని తెలిపారు. నియోజకవర్గంలో వజ్రకరూరును కరువు మండలంగా ప్రభుత్వం ప్రకటించిందని, మిగతా ఉరవకొండ, విడపనకల్, బెలుగుప్ప, కూడేరు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిద్ధప్ప, రామాంజనేయులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### విహారయాత్రకు బయలుదేరిన

## ఉమ్మడి కూటమి కౌన్సిలర్లు



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో హిందూపురం మున్సిపల్ చైర్ పర్సన్ స్థానం ఎన్నిక నేపథ్యంలో హిందూపురం కూటమి కౌన్సిలర్లు విహారయాత్రకు సోమవారం బయలుదేరి వెళ్ళారు. మున్సిపల్ చైర్మన్ ఇంద్రజ రాజీనామాతో చైర్మన్ పదవి ఎన్నిక చేయడంతో చేయడానికి తెలుగుదేశం బిజెపి కౌన్సిలర్లు కసరత్తు చేస్తున్నారు మెజార్టీ తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు ఉండడంతో టిడిపి తరఫున చైర్మన్ ఎన్నిక కానుంది కానున్నదని పార్టీ కార్యాలయం వెల్లడించింది. ఈ సందర్భంగా కౌన్సిలర్లను విహార యాత్రకు తీసుకెళ్లినట్లు నాయకులు తెలిపారు. కొద్దిరోజుల కిందట కొంతమంది కౌన్సిలర్ వైసీపీ కౌన్సిలర్లు టిడిపిలో కి రావడం అందులో నలుగురు వైసీపీ కౌన్సిలర్లు మల్ల వైసీపీలోకి జగన్ సమక్షంలో వెళ్లడం జరిగింది దీంతో పురంలో పురపాలక సంఘం ఎన్నికపై ఉత్కంఠ నెలకొంది ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర ఆధ్వర్యంలో కౌన్సిలర్లను సమన్వయం చేసి చైర్మన్ ఎన్నికకు పూర్తి మెజార్టీ ఉండే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇటీవల కౌన్సిలర్లు రహమత్ బీ, మణి తెలుగుదేశం పార్టీలోకి రావడం చైర్మన్ ఎన్నిక కు పూర్తి మెజార్టీ రావడం జరిగింది. ఏదేమైనా హిందూపురం అభివృద్ధి కోసం మున్సిపల్ చైర్మన్ ఆరవ వార్డు కౌన్సిలర్ డి ఈ రమేష్ కుమార్ పేరును ప్రతిపాదించినట్లు పార్టీ వర్గాలు తెలిపారు.

## పుట్టిపర్తిలో జరిగిన సమావేశంలో పాల్గొన్న బిజేపి జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ స్వామి సోమవారం పుట్టపర్తిలో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుట్టపర్తి నుంచి కొడికొండ చెక్పోస్ట్ మీదుగా జిల్లా అధ్యక్షులు మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ బీజేవైఎం అధ్యక్షుడు మిట్ట వంశి బెంగళూరుకు వెళు తుండగా మండల బిజెపి నాయకులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల వేసి ఘనంగా స్వాగతం తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూపురం



మండల బిజెపి నాయకులు, చిలమత్తూర్ మండల బిజెపి నాయకులు, భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు జీఎన్ జయచంద్ర, బలాపురం శ్రీనివాసులు, ఎస్ లక్ష్మీనారాయణ, బి హసీనా, అజ్మతుల్లా, తంగేపల్లి శ్రీనివాసులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని ఎస్పీకి ఫిర్యాదు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి గ్రామానికి చెందిన హరిణి బాయ్, అనే మహిళ తన భర్త అధనం కట్నం కోసం వేధిస్తూ తనను కాపురానికి రానివ్వలేదని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీకి సోమవారం ఫిర్యాదు చేసింది. నా భర్త రాహుల్ నాయక్, అనంతపురంలో నివాసముంటు గుంతకల్లు రైల్వే డివిజన్లో ఉద్యోగం చేస్తున్నారని, తన పెళ్లి సమయంలో 20 తులాల బంగారం కారు కొనుగోలుకు 8 లక్షల 70,000 నగదు అందజేశామని, అది చాలక అదనపు కట్నం కోసం తనను వేధిస్తూ తన తండ్రి వద్ద పెడపల్లి గ్రామంలో 10 సెంట్లు స్థలాన్ని రాయించుకొని రమ్మని తరచూ వేధించేవాడని, అలా అయితే కాపురానికి రమ్మని, లేకపోతే వద్దని, తెలిపారని, తనకు 18 నెలల ఒక కుమార్తె, ఉందని బిడ్డను చూడడానికి సైతం అతను రాలేదని, ఆమె ఎస్పీ ముందు కన్నీరు మున్నీరయ్యారు, గతంలో విజయవాడలో ఒక యువతతో నిశ్చితార్థమై కట్న కానుకల విషయంలో పెళ్లి జరగలేదని, అనంతరం మాయ మాటలు చెప్పి మమ్మల్ని మోసగించారని ఎస్పీకి ఫిర్యాదు చేశారు. గర్భిణీ అని కూడా చూడకుండా నన్ను ఇంటి నుండి గెంటి వేశారని తన ఆడపడుచు, మా అత్తగారు, నా భర్త, వేధింపులకు గురి చేస్తూ ఉండేవారని, తన కుమార్తె కు తనకు ప్రాణహాని ఉందని, ఎస్పీకి విన్నవించారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 6అర్జీలు

## – పదే పదే గెర్హాజరవుతున్న పలు శాఖల అధికారులు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు భూ సమస్యలపై ఆరు ఆర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ మోహన్ కుమర్ తెలియజేశారు. భూ సమస్యలపై గతంలో వచ్చిన ఆర్జీలే మళ్లీ వచ్చాయని...వాటిని ఆయా గ్రామాల విఆర్వోలతో విచారించి రికార్డులన్ని కచ్చితంగా ఉండి న్యాయంగా ఉంటే బాధితుల భూ సమస్యలను పరిష్కరిస్తామని తహశీల్దార్ తెలియజేశారు. అయితే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఆరు శాఖల అధికారులు ఆర్‌డబ్ల్యూఎస్, హౌసింగ్, అగ్రికల్చర్, వెలుగు, ఎంపీడీవో కార్యాలయం నుంచి ఏవో, ఐసీడీఎస్, వెటర్నరీశాఖ అధికారులు హాజరయ్యారు. ఇంకా మండలంలో ప్రధాన శాఖలైన విద్యుత్, విద్య, హార్టికల్చర్, సీఎస్‌డిటి,తదితర శాఖల అధికారులు గెర్హాజరయ్యారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు హాజరు కాకుండా పలు శాఖల అధికారులు పదే పదే గెర్హాజరవుతుండటం గమనార్హం.

# సభ్యత్వ నమోదుతో ప్రతి టిడిపి కార్యకర్తకు భరోసా

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** పార్టీ సభ్యత్వ నమోదుతో ప్రతి టిడిపి కార్యకర్త భవిష్యత్‌కు భరోసా అని టిడిపి మండల కన్వీనర్ బి.శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ఆత్మకూరు టీడీపీ కార్యాలయం లో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ సభ్యత్వ నమోదును విస్తృతంగా చేపట్టాలని టిడిపి నాయకులు చేపట్టాలని సూచించారు. సభ్యత్వ నమోదులో మండలాన్ని మందంజలో నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ బాబు, క్లస్టర్ ఇంచార్జె లు వెంకటనారాయణ, కృష్ణమోహన్ చౌదరి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎర్రవంకపల్లిలో ఇండిగ్యాప్ కార్యక్రమం



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఎర్రవంకపల్లి గ్రామంలో సోమవారం ఇండి గ్యాప్ సర్టిఫికెట్ కార్యక్రమంలో భాగంగా నల్లమాడ ఎఫ్ పిఓ ఆధ్వర్యంలో నల్లమాడ, అమడ గూరు, ఓబులదేవరచెరువు మండలాల నుంచి 15 మంది రైతులను ప్రాథమికం గా గుర్తించడం జరిగింది. రైతుల దగ్గర వున్న వేరుశనగ కాయలు తేమ శాతం, గింజ నాణ్యత పరిశీలించి ఏపీ మాస్ సహకారం తో కొనుగోలు చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసి నేడు సుధాకర్ రెడ్డి, ఎర్ర వంక పల్లి గ్రామానికి చెందిన రైతు నుంచి సుమారు పదిహేను క్వింటాలు సేకరించడం జరిగిందన్నారు. రైతులు సాంకేతికతను అందిపుచ్చుకొని యాజమాన్య పద్ధతులను అనుసరించి పండించిన పంటకు గిట్టుబాటు ధర కంటే ఎక్కువగా రైతుల నుండి కొనుగోలు చేయుటకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని, కదిరి సహాయ వ్యవసాయ సంచాలకులు, జిల్లా వనరుల కేంద్రం, పుట్టపర్తి సనావుల్లా తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అడ్వైజర్ సుమతి, ఇంటర్నల్ ఆడి టర్ వెంకటేష్, వ్యవసాయ సహాయకురాలు కృష్ణవేణి, ఆర్ బి కే సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం

## – వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు పీజేఆర్ సుధాకర్‌బాబు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం చెందిందని వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు పీజేఆర్ సుధాకర్‌బాబు విమర్శించారు. సోమవారం ఆయన నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో అనంతపురం జిల్లా వైసీపీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏ అజెండాతో అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందో ఆ హామీలను అమలు చేయాలని తాము కోరుతున్నామన్నారు. నాలుగు నెలల కాలంలోనే రాష్ట్ర వ్యాప్తం గా లక్ష మంది పింఛన్లు కోత వేశారని, ఉచితంగా గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెప్పి ఇప్పుడు డబ్బులు కట్టాలని చెబుతున్నారన్నారు. అధికారంలోకి రావడానికి ఎన్ని అపద్దాలు అయినా ఆడొచ్చన్న ఏకైక సూత్రాన్ని చంద్రబాబు నమ్ముతున్నారన్నారు. రెడ్ బుక్ అంటూ భయపెట్టాలని చూస్తే భయపడేవాళ్లు ఎవరూ లేరన్నారు. తాము కూడా పుస్తకాలు రెడీ చేస్తున్నామని, ఇప్పుడు భయపెడుతున్న వారి పేర్లు అందులో ఉంటాయన్నారు. ఎన్నికలు 2027లో అయినా.. 2029లో అయినా రోజులు మారడం ఖాయమని అన్నారు. రాజ్యహింసను ప్రోత్సహించేవాళ్లెవరూ బతికిబట్టకట్టలేదన్న వాస్తవాన్ని చంద్రబాబు గ్రహించాలన్నారు. జగన్ ప్రయాణమంతా ముళ్లబాట.. ఉద్యమం..తిరుగుబాటు.. నమ్మిన సిద్ధాంతం కోసం ఎంత వరకైనా వెళ్లడమేన్నారు. జిల్లాలో ఎస్సీ విభాగంను మరింత బలోపేతం చేస్తామన్నారు. పార్టీ సంస్థాగత వ్యవహారాలను చర్చించామని, అందరూ కలిసికట్టుగా పని చేసి వైఎస్ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుంటామని సుధాకర్‌బాబు తెలిపారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇసుక,మద్యం అక్రమ రవాణా చేస్తూ అరాచక పాలన సాగిస్తుందని ధ్వజమెత్తారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వంపై ప్రజా సమస్య పద్దతిలో పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ శింగనమల నియోజకవర్గ ఇన్‌చార్జ్ వీరాంజినేయులు, మేయర్ వసీం, జెడ్పి వైస్‌చాన్స్‌లర్ నాగరత్నమ్మ, ఎస్సీసెల్ నాయకులు పెన్నోబిలేసు తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మారుతి బజారులో సోమవారం తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు జోరుగా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్త భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం వంద రూపాయలు చెల్లిస్తే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ప్రమాద బీమా ఐదు లక్షల రూపాయలు , మట్టి ఖర్చులు కింద 15 వేల రూపాయలు ఆ కుటుంబానికి అందుతుందన్నారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు శ్రీరామరక్ష. అలాగే కార్యకర్తలు గురించి ఎంతగానో ఆలోచించే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ కార్యక్రమాన్ని పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ల ఆదేశాల మేరకు ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శంకర్ ,డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు , మైలే రామచంద్ర, కోట్ల మంజూరెడ్డి ,ఎం రవికుమార్, బడా కేశవరెడ్డి, బడా నారాయణరెడ్డి ,జి సుధాకర్ రెడ్డి, క్షేత్ర సహాయకులు కె.బి మంజునాథ రెడ్డి, దుద్దుకుంట హనుమంత్ రెడ్డి, డ్రైవర్ అంజిబాబు, కే భాస్కర, దస్తగిరి, డీలర్ శంకర్, కే. గంగరాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మురుగునీటి నిల్వలతో ప్రజలకు విష జ్వరాలు

మడకశిర మేజర్ న్యూస్: కళ్ళు మరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు మాధుర్య వినోద్ ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మండల పరిధిలోని గౌడనహల్లి పంచాయితీ లోని తురకవాండ్లపల్లి గ్రామంలో సోమవారం మురగునీటి నిల్వ వలన ప్రమాదకరమైన విష జ్వరాలైన డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని, విషజ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెల్త్ సూపర్వైజర్ రాంప్రసాద్ మరియు మడకశిర సబ్ యూనిట్ ఆఫీసర్ షమీ ఉల్లా సోమవారం గ్రామ ప్రజలకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది కలిసి గ్రామంలో తిరుగుతూ ప్రజల ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ, గ్రామంలో ఉన్న మురుగునీటి నిల్వ ఉన్న గుంతలపై వారు శానిటేషన్ స్ప్రే చేయించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ రామ్ ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్లు ఉషాలత, చెన్న కేశవరెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సౌజన్య, ఆశ వర్కర్ నాగమణి, మడకశిర సబ్ యూనిట్ ఆఫీసర్ షమీ ఉల్లా, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# కిక్కిరిస్తున్న పెద్దాసుపత్రి

## – రోజురోజుకు పెరుగుతున్న రోగుల సంఖ్య

## – 3000 వస్తున్న ఓపిఐపి కేసులు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి రోగుల తాకిడి రోజు రోజుకు పెరిగిపోతుంది. సోమవారం నుంచి శనివారం వరకు పెద్ద సంఖ్యలో రోగులు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స కోసం వస్తున్నారు. ప్రతిరోజు అవుట్ పేషెంట్ ఇన్ పేషంట్ దాదాపుగా 3000 వరకు వస్తున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. మధ్యాహ్నం మూడు గంటల సమయం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని రక్త పరీక్షల నమూనా కేంద్రం వద్ద భారీ ఎత్తున రోగులు వారి సహాయకులు చేరుకొని తమ రిపోర్టుల కోసం వేచి ఉన్నారు. జిల్లావ్యాప్తంగా వైరల్ జ్వరాలు ప్రభలుతున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాలలో తగిన జాగ్రత్తలను పాటించాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి రోగుల తాకిడి రోజు రోజుకు పెరుగుతోందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు తెలిపారు.

# శ్రీ సత్య సాయి జిల్లా ఇన్‌చార్జి మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా ఇన్‌చార్జి మంత్రి , రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ఏ సత్య ప్రసాద్‌ని జిల్లా ఎస్పీ వి.రత్న మర్యాదపూర్వకంగా సోమవారం కలుసుకున్నారు. సాయి ఆరామంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ పుష్పగుచ్ఛం అందజేస్తూ, జిల్లా శాంతిభద్రతలపై గౌరవ మంత్రిని కలిసి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ, మంత్రితో జిల్లాలోని శాంతి భద్రతల గురించి పలు అంశాలను వివరించారు. జిల్లా పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలు, ప్రజలకు అందిస్తున్న సేవలు, నేరాల నివారణ చర్యలు వంటి విషయాలను ప్రస్తావించారు. అలాగే, జిల్లాలో నెలకొన్న సవాళ్లు మరియు వాటిని ఎదుర్కొనే విధానాలపై కూడా మంత్రి అవగాహన కల్పించారు. శ్రీ సత్య ప్రసాద్ జిల్లా అభివృద్ధి, శాంతి భద్రతలను కాపాడేందుకు అన్ని విధాలా సహకారం అందించడానికి మంత్రిత్వ శాఖ ఎప్పటికప్పుడు పోలీస్ శాఖతో కలిసి పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు న్యాయం అందించడంలో పోలీస్ శాఖ తీసుకోవాల్సిన మరింత సమర్థవంతమైన చర్యల గురించి కూడా చర్చించారు. జిల్లాలో ఉన్న ప్రధాన సమస్యలు, ముఖ్యంగా నేరాలు, డ్రగ్స్,



మహిళలపై జరుగుతున్న దాడులు మరియు దోపిడీలపై ఎస్పీ శ్రవణంగా చెప్పి, ఈ సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

# రైతులకు పెట్టుబడి సాయం రూ.20వేలు అమలు చేయాలి

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు పెట్టుబడి సాయం కింద రూ.20,000లు అందజేస్తామని రైతాంగాన్ని ఆదుకుంటామని ప్రకటనలు చేశారు. అయితే గత ఐదు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఆ ఊసే లేదని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరెడ్డి, మండల రైతు సంఘం నాయకుడు లక్ష్మీనారాయణ, సోమవారం సచివాలయంలోని వ్యవసాయ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో కరువు పరిస్థితి నెలకొందని, దీంతో రైతుల తీవ్రంగా నష్టపోయారు దాదాపు లక్షల ఎకరాల్లో రైతులు పంటలు వేయలేకపోయారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ముగిసింది రబీ సీజన్ ప్రారంభమైనను రైతులకు పెట్టుబడి సాయం అందించలేకపోతున్నారని తెలిపారు. కావున వెంటనే రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.20000లు అందించాలని సిపిఎం నాయకులు డిమాండ్



చేస్తూ వినతి పత్రం అందజేశారు. కావున అయినా రాష్ట్ర ప్రభుత్వం స్పందిస్తూ రైతులకు న్యాయం చేయాలని లేనిపక్షంలో విడుతుల వారి సమ్మెలు ఉధృతం చేస్తామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకుడు జయచంద్రారెడ్డి, ఎస్ వెంకటేశులు, శ్రీరామప్ప, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై శ్రద్ధగా చర్యలు తీసుకోవాలి - ఎస్పీ రత్న

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వి.రత్న, పలు ఫిర్యాదులను స్వీకరించి, తక్షణ విచారణకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 36 ఫిర్యాదులు ప్రజల నుండి స్వీకరించబడగా, వాటిలో చట్ట పరిధిలో పరిష్కరించగల అంశాలను జాగ్రత్తగా పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదిదారుల సమస్యలను జిల్లా ఎస్పీ వ్యక్తిగతంగా తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుదారుని వ్యక్తిగతంగా పలకరిస్తూ, వారి సమస్యలు మరియు అవసరాలు విని, తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ముఖ్యంగా సివిల్ తగాదాలు, కుటుంబ కలహాలు, భూ వివాదాలు, గ్రామ గొడవలు వంటి అంశాలలో ఉన్నాయి. ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్‌లో నేరుగా మాట్లాడి, పరిష్కారం తక్షణమే తీసుకోవాలని సూచించారు.




ఫిర్యాదులు మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని, ప్రజలతో స్నేహపూర్వకంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సంబంధిత పోలీస్ అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.

# ప్రెస్‌క్లబ్‌కు స్థలం కేటాయించాలంటూ ఇన్చార్జ్ మంత్రికి వినతి

**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం లో నూతన ప్రెస్ క్లబ్ నిర్మాణం కొరకు ప్రభుత్వ స్థలం కేటాయించాలని సోమవారం జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ కు ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు పుల్లయ్య వినతి పత్రం సమర్పించారు. జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశానికి విచ్చేసిన సందర్భంలో ఏపీడబ్ల్యూజే నాయకులు పుల్లయ్య, బాబు శ్రీనివాసులు, లెక్కల హరికృష్ణ , నాగరాజ్ తోపాటు జర్నలిస్టులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నూతన జిల్లా ఏర్పడి మూడు సంవత్సరాలు అవుతుందని ఇప్పటివరకు జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ లేక జర్నలిస్టులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సమస్య దేవతలను దృష్టిలో ఉంచుకొని జిల్లా కేంద్రంలో తక్షణమే క్లబ్బు ఏర్పాటుకు ప్రభుత్వ స్థలం కేటాయించాలని విన్నవించారు.



అదేవిధంగా అర్హులైన జర్నలిస్టులకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.



# రాష్ట్రస్థాయికి ఎంపికైన బుక్కపట్నం విద్యార్థులు

బుక్కపట్నం మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లాలో జరిగిన ఎస్ జి ఎఫ్. స్విమ్మింగ్ పోటీలలో . జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల బుక్కపట్నం చదువుతున్న విద్యార్థులు అండర్ 19 కు గోవర్ధన్ . పదవ తరగతి మరియు అండర్.19 కు మంజునాథ్ పదవ తరగతి అండర్ 17 కు ధనంజయ పదవ తరగతి ఈ పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి కు ఎంపికయ్యారు. అని వీడి నాగరాజు తెలియజేశారు ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రస్థాయి పోటీలు నవంబర్ 5 తేదీ నుండి 7 వరకు నరసరావుపేటలో జరుగుతాయి. అండర్ 14 బాల్ బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయి కు వెంకట సాయి ఎనిమిదో తరగతి విద్యార్థి ఎంపికయ్యాడు . ఈ పోటీలు అన్నమయ్య జిల్లా ములకల చెరువు లో జరుగుతాయని తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు కె.జగదీశ్ . సత్యసాయి జిల్లా ఏ పీ పీఆర్ అధ్యక్షులు వరప్రసాద్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# 6న చలో కలెక్టరేట్ విజయవంతం చేయండి..

## - ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరణ




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 6వ తేదీన తలపెట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో ఎందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. విద్యా రంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎస్ఎఫ్ఐ ఉద్యమిస్తుందని పరమేష్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిద్దు, ఎస్కేయూ అధ్యక్ష కార్యదర్శులు శివారెడ్డి వంశీ, ఎస్ఎఫ్ఐ నాయకులు రాముడు మోహన్ సాయి హర్ష తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నల్లమాడ, మేజర్ న్యూస్: మండల పరిధిలోని బాపనకుంట ఆర్ డి టి క్వార్టర్స్ నందు నివాసం ఉంటున్న పి.చిరంజీవి (30) కడుపు నొప్పి భరిం చలేక సోమవారం ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకున్నట్లు పోలీసులు బంధు వులు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపిన వివరాల మేరకు.. పిల్లలు దీపావళి పండుగకు ఇంటికి రావడం జరిగిందని, వారందరినీ ఉదయ మే వారి వారి పాఠశా లలకు పంపించి భార్య పొలం పనులకు వెళ్లిన అనంతరం ఇంటిలో ఎవరు లేని సమయం చూసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఇంటిలో పెద్ద దిక్కు కోల్పోవడంతో ఆ కుటుంబ సభ్యుల రోదన అందరినీ కలిసి వేసింది. విషయం తెలుసుకున్న నల్ల మాడ పోలీసులు సంఘటన స్థలాన్ని సందర్శించి, మృతికి గల కారణాలను తెలుసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పంచ నామా నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఏఎస్ఐ సూర్యనా రాయణ పేర్కొన్నారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని ఆర్థిక సాయం అందిం చి వారికి చేయూత నందించాలని గ్రామ స్తులు కోరుతున్నారు.






# అలుగు పారుతున్న పరిగి చెరువు

**పరిగి మేజర్ న్యూస్ :** పరిగి చెరువు నిండుకుండల మారడంతో గ్రామస్తులు అలుగు పారుతున్న దృశ్యాలను తిలకించి సోమవారం చెరువు తల్లి సల్లంగా చూడవమ్మ అంటూ చెరువులో గంగా దేవతకు హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీసత్యసాయి జిల్లాలో పెద్ద చెరువుల్లో ఒకటిగా గుర్తింపు పొందిన పరిగి చెరువు రైతుల పాలిట వరప్రదాయినిగా మారింది. కర్ణాటక ఎగువ ప్రాంతంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలకు జయమంగళి నదికి వరదలు వచ్చాయి. ఒట్టిపోయిన పరిగి చెరువుకు వారం రోజులుగా వరద వచ్చి చేరుతుండటం తో నిండి మరవ కట్టపై నుంచి నీరు ఉప్పొంగి ప్రవహిస్తోంది. చెరువునిండి అలుగు పారడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

చెరువు నిండడంతో చెరువు కింద ఉన్న ఆయకట్టు వ్యవసాయానికి మరియు చేపల పెంపకానికి మత్స్యకారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్తులు అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పోలీసు సిబ్బంది గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## స్వర్ణోత్సవ మహాసభలను విజయవంతం చేయండి

### – జిల్లా యుటిఎఫ్ అధ్యక్షుడు భూతన్న

మడకశిర, మేజర్ న్యూస్: యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా యూటీఎఫ్ అధ్యక్షులు భూతన్న తెలిపారు. సోమవారం స్థానిక పట్టణంలోని ఎంపీపీ ఎస్ కేపీ స్కూల్ లో ఏర్పాటుచేసిన యుటిఎఫ్ జోనల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ, యుటిఎఫ్ ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.వచ్చే ఆది వారం రోజు కదిరి పట్టణము లోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల వద్ద మహా సభలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల ఉన్న యుటిఎఫ్ నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యి, మహాసభల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భూతన్న పిలుపుని చ్చారు.. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు కే భూతన్న మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనేని అమలు చేయాలని, బకాయి పడ్డ %ణ్యూాఖీ,ూూ+ూ×జ% లను వెంటనే విడుదల చేయాలని అప్లై చేసుకున్న %జుూం%వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు వీ.యన్. మాలింగప్ప, డి. నరసింహప్ప, మూడ్లగిరియప్ప, దేవరాజు ,ఏ అనిల్ కుమార్, జి.రామాంజనే యులు, ఎం నజీర్ నంజప్ప నంజప్ప, సూర్య ప్రకాష్, వంశీకృష్ణ, కాశి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## తెదేపా కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల



మడకశిర, మేజర్ న్యూస్: మండల పరిధిలోని గుండుమల గ్రామానికి చెందిన తెదేపా కార్యకర్త నాగరాజు గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం మడకశిర ప్రభుత్వ ఆసుపత్రి లో చేరి చికిత్స తీసుకుంటున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల సోమవారం ఆసుపత్రికి చేరుకొని నాగరాజు ను పరామర్శించారు.అనంతరం అతని ఆరోగ్య పరిస్థితి ని గుండు మల అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది,తెదేపా నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.